# న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

TGBIL/25/A0887

# NYAYAMITHRA NEWS

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేధికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది.. అలాగే ప్రభుత్వ విభాగంలో నేలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికీ సంబందిచిన సమాచారని, సాక్షాలతో మాకు తెలియపరచగలరు.. ..ఎడిటర్ డెస్క్ 94916 23567

| హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 05 | శుక్రవారం 5 - 6 - 2026 | ఎడిటర్ : కందాడి మహేందర్ రెడ్డి | పేజీలు : 8 | వెల : రూ. 5/- |
|---|---|---|---|---|---|---|
| HYDERABAD | Volume : 01 | Issue No : 05 | Friday, June, 5, 2026 | KANDADI MAHENDER REDDY | PAGES : 8 | RS : 5/- |


## ఎట్టకేలకు కేరళను తాకిన రుతుపవనాలు

- మూడు రోజులు ఆలస్యంగా దేశంలోకి ప్రవేశం
- దేశవ్యాప్త వర్షాకాలానికి ఆరంభం రైతుల్లో కొత్త ఆశలు



**తిరువనంతపురం,జూన్,4:** దేశవ్యాప్తంగా ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు ఎట్టకేలకు కేరళ తీరాన్ని తాకాయి. ఈ విషయాన్ని భారత వాతావరణ శాఖ గురువారం అధికారికంగా ప్రకటించింది. సాధారణంగా జూన్ 1వ తేదీన రావాల్సిన రుతుపవనాలు,ఈసారి మూడు రోజులు ఆలస్యంగా వచ్చాయి. కేరళ తీరంలో వాతావరణం అనుకూలంగా మారడంతో ఇవి దేశంలోకి ప్రవేశించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. నాలుగు నెలల పాటు సాగే వర్షాకాలానికి ఇది ఆరంభం అని చెప్పవచ్చు. భారత్‌లో వ్యవసాయ రంగం ఎక్కువగా వర్షాలపైనే ఆధారపడి సాగుతోంది. మొత్తం సాగవుతున్న భూమిలో దాదాపు 51శాతంప్రాంతానికి ఈ రుతుపవన వర్షాలే ప్రధాన ఆధారం. కోట్లాది మంది ప్రజల జీవనోపాధి, గ్రామీణ ప్రాంతాల ఆదాయం ఈ వానలపైనే ఆధారపడి ఉన్నాయి.

# ఇరాన్ యుద్ధం సెగ..

### భారత ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు కేంద్రం కీలక నిర్ణయం..?

- ప్రభుత్వ సెక్యూరిటీలపై క్యాపిటల్ గెయిన్స్ టాక్స్ రద్దు చేసే యోచన
- ఆదాయపు పన్ను చట్ట సవరణకు ఆర్డినెన్స్ తెస్తున్నట్లు సమాచారం



**న్యూఢిల్లీ,జూన్,4:** ఇరాన్ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉంది. ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కీలక అడుగు వేసినట్లు తెలుస్తోంది. దేశంలోకి విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించడమే లక్ష్యంగా సంచలన నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు చెబుతున్నాయి. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించినట్లు సమాచారం. ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆదాయపు పన్ను చట్టాన్ని సవరించనున్నారు. ప్రభుత్వ సెక్యూరిటీల్లో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు పెట్టే పెట్టుబడులపై క్యాపిటల్ గెయిన్స్ పన్నును పూర్తిగా రద్దు చేయనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రపతి ఆమోదం లభించిన వెంటనే ఈ కొత్త నిబంధన అమల్లోకి రానుంది. ప్రస్తుత నిబంధనల ప్రకారం విదేశీ ఇన్వెస్టర్లు 12.5 శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల (ఎల్‌టీసీజీ) పన్ను చెల్లిస్తున్నారు. 12 నెలల కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకునే బాండ్లు, లిస్టెడ్ షేర్లపై ఈ పన్ను విధిస్తారు. దీనికి తోడు ప్రభుత్వ బాండ్ల ద్వారా వచ్చే వడ్డీ ఆదాయంపై 20 శాతం విత్‌హోల్డింగ్ పన్ను కడుతున్నారు. గతంలో దీనిపై ఉన్న 5 శాతం రాయితీ రేటును 2023 లోనే కేంద్రం తొలగించింది. అయినా ఈఏడాది విదేశీ ఇన్వెస్టర్లు భారతీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.2.5 లక్షల కోట్లు ఉపసంహరించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల అమ్మకాలను అడ్డు కునే ందుకు పన్ను కోతలు విధించాలనే డిమాండ్లు వచ్చాయి.దేశ విదేశీ మారక నిల్వలను మరింత బలోపేతం చేయడానికి భవిష్యత్తులో మరి కొన్ని చర్యలు చేపట్టే అవకాశం ఉంది...

## ప్రభుత్వం అనుకుంటే నన్ను ఎప్పుడో పట్టుకునేది

### పరారీలో ఉన్న వ్యక్తిగా అభివర్ణించడంపై లలిత్ మోదీ ఆగ్రహం



**న్యూఢిల్లీ,జూన్,4:** తాను దేశం విడిచి పారిపోయిన వ్యక్తిననే ప్రచారాన్ని ఐపీఎల్ మాజీ ఛైర్మన్ లలిత్ మోదీ తీవ్రంగా ఖండించారు. తాను ఎక్కడికీ పారిపోలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం అనుకుంటే తనను ఎప్పుడో పట్టుకునేదని అభిప్రాయపడ్డారు. భారత్ లాంటి శక్తిమంతమైన దేశం కళ్లు గప్పి ప్రపంచమంతా తిరగడం అసాధ్యమని వాదించారు. తాను పారిపోతున్నట్లు మీడియానే తప్పుడు ప్రచారం చేస్తోందని ఆరోపించారు. దేశంలో తనపై ఉన్న కేసులను పూర్తిగా క్లియర్ చేసుకునేందుకు భారత్‌కు తిరిగి వస్తారా? అనే ప్రశ్నకు ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చారు. రుజువు చేసుకోవాలనే బలమైన కోరిక ఇప్పుడు తనలో లేదని స్పష్టం చేశారు. తనపై వస్తున్న ఆర్థిక అవకతవకలు, మనీ లాండరింగ్ ఆరోపణలను తోసిపుచ్చారు.

## పవన్ సభకు అనుమతి ఎందుకు ఇవ్వలేదు..?

- తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఎద్దేవా
- ఎవరైనా, ఎక్కడైనా సభ పెట్టుకునే హక్కు ఉందని వ్యాఖ్య
- రాజకీయ పరిస్థితులను బట్టి తెలంగాణలో పొత్తు ఉంటుందని వివరణ
- జనసేనతో పొత్తుపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి...



**హైదరాబాద్,జూన్,4:** తెలంగాణలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ సభ పెడ తానంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామ చందర్ రావు విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరై నా,ఎక్కడైనా సభ పెట్టుకునే హక్కు ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జనసేన సభకు ఎందుకు అనుమతి ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఉద్దేశపూర్వకంగానే మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొట్టాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు పార్టీలను ప్రజలు పూర్తిగా తిరస్కరించే పరిస్థితి వచ్చిందని అన్నారు. అందుకే తమ ఉనికిని కాపాడుకోవడానికే మళ్లీ ప్రాంతీయ సెంటిమెంట్‌ను వాడుకుంటున్నాయని మండిపడ్డారు.

### అమిత్ షాపై వివాదాస్పద వ్యాఖ్యలు..

## మమతా బెనర్జీపై కేసు నమోదు



- హోం శాఖపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఆరోపణలు
- బంగ్లాదేశ్ నేత హాదీ హత్య వెనక కేంద్రం ఉందన్నారని ఫిర్యాదు
- దేశ ప్రతిష్ఠ దెబ్బతీసేలా మాట్లాడారని పోలీసులకు ఫిర్యాదు
- సిలిగురి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు
- దేశాల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని ఆందోళన..

**కోల్‌కత్తా, జూన్,4:** పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై సిలిగురి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, హోం మంత్రి అమిత్ షాపై ఆమె వివాదాస్పద వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలువచ్చాయి. ఓన్యాయవాది ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. జూన్ 2న కోల్‌కతాలో జరిగిన నిరసన సభలో మమతా బెనర్జీ మాట్లాడుతూ..బంగ్లాదేశ్ జాతీయుడు ఉస్మాన్ హాదీ హత్య గురించి ప్రస్తావించారు. ఆ హత్య వెనుక కేంద్ర హోం శాఖ ప్రమేయం ఉందనేలా ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈవ్యాఖ్యలపై లాయర్ రింకీ సేన్ ఛటర్జీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ హంతకులు మేఘాలయ సరిహద్దు దాటిబెంగాల్‌లోకి రాగా రాష్ట్ర ఎస్టీఎఫ్ పోలీసులు అరెస్ట్ చేశారని గుర్తు చేశారు. అయితే ఈ హత్య కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకే జరిగిందని మమతా బెనర్జీ ఆరోపించడం సరికాదన్నారు. ఇలాంటి వ్యాఖ్యల వల్ల భారత్, బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

### ఇన్‌స్టాగ్రామ్ వేదిక మాత్రమే, బ్యాలెట్ బాక్స్ కాదు.. కాక్రోచ్ పార్టీపై శశి థరూర్



**న్యూఢిల్లీ,జూన్,4:** కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ యువతకు, ముఖ్యంగా జెన్-జీ తరానికి కీలక సందేశం ఇచ్చారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) ఉద్యమాన్ని ఉద్దేశించి ఆయన 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రికలో వ్యాసం రాశారు. కానీ అది ఓటు వేసే బ్యాలెట్ బాక్స్ కాదు" అని స్పష్టం చేశారు. కేవలం సోషల్ మీడియా నిరసనలతోనే మార్పు రాదని, వ్యవస్థలో భాగస్వాములు కావడం ద్వారానే శాశ్వత మార్పు సాధ్యమవుతుందని యువతకు హితవు పలికారు. పేపర్ లీక్‌లు, పరీక్షల నిర్వహణలో వైఫల్యాల వల్ల యువత ఎదుర్కొంటున్న నిరాశ, కోపం చాలా సమంజసమైనవని థరూర్ అభిప్రాయపడ్డారు.

### పవన్ కల్యాణ్ కు మరోసారి

## అస్వస్థత..!

### కేబినెట్ సమావేశంలో వెన్నునొప్పితో బాధపడ్డ పవన్



**హైదరాబాద్,జూన్,4:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. అమరావతిలో జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం నుంచి ఆయన ఉన్నట్టుండి మధ్యలోనే వెళ్ళిపోవడం చర్చనీయాంశంగా మారింది. కేబినెట్ భేటీ కొనసాగుతున్న సమయంలో పవన్ కల్యాణ్‌కు తీవ్రమైన వెన్నునొప్పి రావడంతో... ఆయన సమావేశం నుంచి నిష్క్రమించి, నేరుగా మంగళగిరిలోని తన క్యాంప్ ఆఫీస్ నివాసానికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్నట్లు సమాచారం అందుతోంది. గత నెలలో కూడా పవన్ కల్యాణ్ అనారోగ్య సమస్యల కారణంగా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన సంగతి తెలిసిందే.

### బోర్డు తిప్పేసిన ఐటీ కంపెనీ..

## రోడ్డున పడ్డ 700 మంది ఉద్యోగులు

- థింక్‌టెక్ ఇండియా సీఈఓ హర్షల్ ఠాక్రే అరెస్ట్
- జనవరి నుంచి ఉద్యోగులకు జీతాల నిలిపివేత
- ల్యాప్‌టాప్‌ల పేరుతో డిపాజిట్లు వసూలు చేసినట్లు ఆరోపణ
- కంపెనీ ఇచ్చిన చెక్కులు కూడా బౌన్స్




**పూణె,జూన్,4:** పూణెకు చెందిన ఐటీ సంస్థ 'థింక్‌టెక్ ఇండియా' తన కార్యకలాపాలను అకస్మాత్తుగా నిలిపివేసింది. దీంతో కంపెనీలో పనిచేస్తున్న700 మందికి పైగా ఉద్యోగులు ఒక్కసారిగా రోడ్డున పడ్డారు. ఆఫీసులకు తాళాలు వేసి ఉండటం, కంపెనీ ప్రతినిధులు అందుబాటులో లేకపోవడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. తమకు రావలసిన బకాయి జీతాలు,సెక్యూరిటీ డిపాజిట్లు ఇప్పించాలంటూ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. ఈ పరిణామంపై పోలీసులు రంగంలోకి దిగారు. ఆర్థిక అక్రమాలు, మోసాలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల ఆధారంగా కంపెనీ సీఈఓ హర్షల్ ఠాక్రేను పోలీసులు అరెస్ట్ చేశారు. 25 ఏళ్ల వయసున్న ఇంటర్న్ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ మోసం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు సంస్థ ఆర్థిక లావాదేవీలపై లోతైన దర్యాప్తు ప్రారంభించారు. తర్వాత మరో 30 మందికి పైగా ఉద్యోగులు, ఇంటర్న్‌లు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదులు చేశారు.

### చంచల్‌గూడ జైల్లో

## బాల్క సుమన్‌ను కలిసిన కేటీఆర్

- సింగరేణి ఆస్తులను ధ్వంసం చేయాలంటూ బాల్క సుమన్ వ్యాఖ్యలు
- చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సుమన్
- కేటీఆర్‌తో పాటు జైలుకు వెళ్లిన తలసాని, సుధీర్ రెడ్డి



**హైదరాబాద్,జూన్,4:** చంచల్‌గూడ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను ఆ . పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు ములాఖత్‌లో కలిశారు. కేటీఆర్‌తో పాటు పార్టీ సీనియర్ నేతలు తలసాని శ్రీనివాస్ యాదవ్, సుధీర్ రెడ్డి కూడా బాల్క సుమన్‌ను పరామర్శించిన వారిలో ఉన్నారు.

**అసలు కేసు నేపథ్యం ఏంటి?:** సింగరేణి కాలరీస్ ఆస్తులను ధ్వంసం చేయాలంటూ, రైలు పట్టాలు కోసేయాలంటూ బాల్క సుమన్ ఇటీవల రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనపై నాంపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ తర్వాత ఈ కేసును బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కుబదిలీ చేశారు. గడిచిన మే 26న తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నిర్వహించిన బహిరంగ సభలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ.. సింగరేణి కాలరీస్‌కు చెందిన జూనియర్ అసిస్టెంట్ ఆనంద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ అరెస్ట్ చర్యలు చేపట్టారు.

# 'Relationship Between Ports Of Rotterdam & Mumbai Is Going To Be A Big One': Netherlands Deputy Consul Van Helden



**Netherlands:** At a time when India and the Netherlands are expanding cooperation across trade, technology and sustainability, Deputy Consul General of the Netherlands, Thierry van Helden, believes maritime and semiconductor partnerships could shape the next chapter of ties between the two countries. In a candid interaction with Free Press Journal, Van Helden spoke about the growing momentum between New Delhi and Amsterdam after the signing of the strategic partnership agreement, describing it as a major boost for bilateral relations. “We were very excited to sign this strategic partnership with India,” he said. “Our trade relationship is already very big, but we can intensify it even further.”

***Maritime Cooperation In Focus***

Calling the maritime sector a “big opportunity”, Van Helden highlighted the importance of the growing connection between Mumbai and Rotterdam. “The relationship between Rotterdam, the largest port in Europe, and Mumbai, the largest port in India, is going to be a big one,” he said, adding that both countries are looking beyond conventional port operations. For the Netherlands, sustainability and innovation remain at the heart of every partnership discussion with India. “If you look at any kind of technology from the Netherlands, there is always going to be an innovative part to it and a sustainable part to it,” he explained. “Those are the selling points the Netherlands brings to India.” He said the partnership is now focusing on greener ports, decarbonisation of shipping, digitisation of supply chains and smoother trade movement through the Green and Digital Corridor initiative. Van Helden also acknowledged that trade bottlenecks still exist because of documentation and coordination issues between agencies. However, he believes digitisation and closer customs cooperation can significantly improve efficiency. “We really try to bring back the time that is needed for processing,” he said. “That will make trade flow even better than it is right now.”

***Semiconductor Push Gains Attention***

The Dutch diplomat was equally optimistic about semiconductor cooperation, especially after Dutch technology company ASML signed an MoU with Tata Group. “That is going to be a very big investment and a very big project,” Van Helden said enthusiastically. “The Netherlands is ready to support and collaborate with India so that India can become a world class player in semiconductors.” He stressed that innovation driven partnerships between Indian and Dutch companies could create long term opportunities for both economies.

***Dutch Firms Looking Closely At India***

When asked whether Dutch investment in India could eventually touch the 100 billion dollar mark, Van Helden pointed towards the India, European Union Free Trade Agreement and the growing confidence Dutch businesses have in the Indian market. “The image of India has improved greatly,” he remarked. “India is now really seen as a destination for Dutch export products, but also as a manufacturing destination.” According to him, many Dutch firms are now following the “China plus one” strategy and exploring India for sourcing and expansion opportunities. At the same time, he underlined the importance of continuing reforms to make investments easier. “One thing India could still do is keep increasing the ease of doing business,” he said. “I think now is the momentum for that.”

***Beyond Business, A Cultural Bond***

The conversation also moved beyond economics and diplomacy. Van Helden smiled while speaking about the growing influence of Indian culture in Dutch society. “The contribution of the Indian community is immense,” he said, referring to the rise of Indian festivals, restaurants and cultural exhibitions across the Netherlands. And when the discussion turned lighter, the diplomat happily shared his favourite Indian dishes. “Butter chicken, I think that’s everyone’s favourite,” he laughed. “But here in Maharashtra, I really love vada pav and pani puri.” The conversation also touched upon football, a subject close to Dutch hearts. When asked about the Netherlands’ long FIFA World Cup history, having reached the finals three times in 1974, 1978 and 2010, and whether he hopes the team can finally lift the trophy, Van Helden responded with a smile. “Yes, we always want the Netherlands to win,” he said. “Hopefully, we will win this time. If we do, we will have a party at the consulate here.”

# West Asia Conflict: 'We’ll Have To Blow Them Up; Trump Warns Oman, Says US Will 'Watch Over' Strait Of Hormuz Amid Fragile Iran Talks



**Washington:** US President Donald Trump has warned Oman not to interfere as fragile talks with Iran continue, claiming the United States will "watch over" the Strait of Hormuz. Asked if he would accept a short-term deal that would allow Iran and Oman to control the strategic waterway, Trump told reporters during a cabinet meeting on Wednesday (local time) at the White House: "No, the strait's going to be open to everybody." "It's international waters. Nobody's going to control it. We're going to watch over it. We'll watch over it, but nobody's going to control it," he said. "That's part of the negotiation that we have." "Oman will behave just like everybody else or we'll have to blow 'em up," Trump warned. Trump's remarks came after Iranian state TV reported that it had obtained an unofficial draft of a Iranian-US agreement that would restore commercial shipping through the Strait of Hormuz to prewar levels within a month, with Iran and Oman jointly managing traffic. The framework also would see the United States lift its blockade of Iranian ports and withdraw military forces from Iran's vicinity. The US side has dismissed the Iranian report as "a complete fabrication." Meanwhile, Oman has been in constant contact with the Iranian officials over the concerns relating to the Strait of Hormuz. Earlier on May 24, Omani officials, led by Foreign Minister Sayyid Badr bin Hamad Al Busaidi, held talks with an Iranian delegation headed by Deputy Foreign Minister Kazem Gharibabadi on freedom of navigation through the Strait of Hormuz and the latest regional developments. According to a statement by Oman's Foreign Ministry, the two sides discussed the principles governing freedom of navigation in the strategic waterway in accordance with international law. The statement said that both sides exchanged views in light of recent developments and discussed ways to strengthen the safety of maritime navigation, trade flows, and supply chains. During the meeting, Al Busaidi received a verbal message from Iranian Foreign Minister Seyed Abbas Araghchi regarding the ongoing Iranian-US talks. The message highlighted the commitment of both countries to restoring freedom of navigation through the Strait of Hormuz in a safe and sustainable manner.

# Who Creates Kiswah? The Sacred Black Cloth Draping Islam’s Holiest Shrine Kaaba In Makkah



The Hajj is one of the most sacred pilgrimages and is also considered the fifth pillar of Islam. The Kiswah, the sacred black cloth covering all four sides of the Holy Kaaba from floor to ceiling in Makkah, is one of the most revered symbols in Islam. Every year, millions of Muslims visiting for Hajj and Umrah witness the majestic silk covering draped over Islam’s holiest shrine inside Masjid al-Haram. But few know about the remarkable craftsmanship and dedication behind its creation. The Kaaba is a cube-shaped stone structure at the centre of the Grand Mosque in Mecca.

***Who makes Kiswah?***

The Kiswah or Kiswa is a black cloth that covers the Kaaba in Mecca. The sacred cloth is draped every year, although the draping date has changed over the years. The term Kiswah means robe and garment. It is considered one of the holiest objects in Islamic art and worship, heavily embroidered in gold and silver with Quranic verses. The sacred Kiswah is handcrafted by skilled artisans in a dedicated workshop in Mecca. It takes roughly 154 craftsmen and tons of pure silk, gold thread and silver to weave it. The curtain part of the Kiswah is highly decorated. The Kiswah is produced at the King Abdulaziz Complex for the Holy Kaaba Kiswah in Saudi Arabia. Established by the Saudi government, the complex employs highly skilled artisans, calligraphers, weavers and technicians who work throughout the year to prepare the cloth. The Kiswah is made from high-quality natural black silk and decorated with verses from the Holy Quran embroidered in gold and silver-plated threads.

***A meticulous process***

Creating the Kiswah is a meticulous process involving multiple stages, including silk dyeing, weaving, printing Quranic inscriptions, embroidery and stitching. More than 600 kilograms of silk and hundreds of kilograms of silver and gold threads are used annually. The cloth stands around 14 metres high and consists of several large panels stitched together with exceptional precision. It costs more than six million dollars.

***The tradition of covering the Kaaba dates back centuries***

The tradition of covering the Kaaba dates back centuries and has evolved through different Islamic eras. Earlier, rulers from Egypt and other Muslim regions were responsible for making the Kiswah. Today, Saudi Arabia oversees the entire process to preserve its spiritual and artistic significance. The Kiswah was first draped over the shrine in pre-Islamic times by King Tubba' As'ad Abu Karib of Yemen around the 4th century C.E. He originally covered the structure with a cloth made of striped red wool. Every year on the 9th day of Dhul Hijjah, during the Hajj pilgrimage, the old Kiswah is replaced with a new one in a deeply symbolic ceremony. The old covering is then carefully preserved, and pieces of it are often gifted to dignitaries and Islamic institutions worldwide, reflecting its immense religious value.

# Canada Horror: 22-Year-Old Indian Student From Gujarat Killed In Knife Attack



**Canada:** A tragic incident has come to light from Canada’s Niagara region. A 22-year-old woman from Gujarat was killed in a knife attack. The deceased has been identified as Vidhi Kalpeshbhai Meghani, a resident of Borsad in the Anand district of Gujarat. Vidhi had been living in Canada for four years and was managing her studies with a part-time job, according to an report. The crime took place on May 15, though the motive for the attack is yet to be known. Police have registered a murder case and are actively searching for the suspect. In a similar incident earlier in the day, a Gujarati woman, identified as Meghna Patel, originally from Jantral village in Vijapur taluka of Gujarat’s Mehsana district, was tragically shot dead in the United States during an alleged robbery attempt at her store. The shocking incident, which was captured on CCTV, has since circulated widely on social media, triggering grief and outrage among both Indian and local communities. According to preliminary reports, Meghna Patel had been residing in the United States with her family for several years and was managing a convenience store at the time of the attack.

# Norway Joins French President Emmanuel Macron’s European Nuclear Deterrence Initiative Amid Growing Security Concerns



**Oslo:** Norwegian Prime Minister Jonas Gahr Store has announced that Norway will join French President Emmanuel Macron's nuclear deterrence initiative, while stressing that the decision will not change Norway's basic policy on nuclear weapons. Norwegian PM Store travelled to Paris on Wednesday (Local time) for talks with Macron. Speaking to Norwegian media, he said Norway's decision was based on the current security situation in Europe and that Europe must assume greater responsibility for its own security.

The Norwegian Prime Minister also emphasised that Norway's nuclear weapons policy remains unchanged. Norway will not allow nuclear weapons to be stationed on its territory in peacetime, he said, adding that Norway will not contribute financially to France's nuclear weapons program, reports Xinhua news agencyIn March, Macron announced plans to strengthen France's nuclear arsenal by increasing the number of nuclear warheads. He also said France was prepared to add "a European dimension" to its nuclear deterrence strategy, noting that several European countries, including Britain, had expressed interest in the initiative. Norway and France signed a new defence agreement in Paris, under which the two countries commit themselves to providing military support to each other if needed. Last month, France and Poland deliberated on conducting joint military exercises as Paris continues to seek European allies' involvement in its nuclear deterrence framework, according to Polish news website Onet.

French President Emmanuel Macron discussed the idea with Polish Prime Minister Donald Tusk during talks in Gdansk, northern Poland, in April, where the two leaders also explored closer cooperation in trade, investment and defence. "Among the options we will consider are information sharing, joint exercises and the possible deployment of forces," Macron told a joint press conference when asked about nuclear cooperation. Tusk said that discussions on nuclear security cooperation were being held discreetly, adding that Poland had joined "an exclusive group that understands the need for European solidarity and sovereignty" by accepting France's invitation, according to the Polish Press Agency. Macron said last month that France would strengthen its nuclear arsenal and incorporate "a European dimension" into its deterrence posture, offering interested partners closer coordination, including consultations and joint exercises. Countries including Sweden, Britain, Germany, Poland, the Netherlands, Belgium, Greece and Denmark have expressed interest.

# US, Iran Agree On Deal Framework, Awaiting Trump Approval: Report




**Washington:** The United States and Iran have agreed on a framework deal for a 60-day ceasefire extension, but the memorandum of understanding still needs US President Donald Trump's approval. Sources told news agency AFP that the two nations had reached an agreement on extending the ceasefire and to launch negotiations on Iran's nuclear programme. According to an Axios report, Iran has also not agreed to the deal yet. The report mentioned that the framework of the deal has been worked on and "mostly agreed" to as of Tuesday, but the senior leadership of both parties still needs to give their approval. Although Trump has been briefed on the details about the deal, he did not sign off on it immediately and said that he "wants a couple of days to think about it", Axios reported quoting a US official.

***Nuclear Weapon, Uranium, Hormuz, Iran Oil: What's In The Deal***

The 60-day memorandum of understanding will include the free flow of shipping through the Strait of Hormuz. That means the Islamic Republic would not be able to levy tolls from ships passing the strategic chokepoint. A US official told the publication that there would be "no harassment" in the strait and that Iran would also be required to remove all mines from the waterway within 30 days. As for the US naval blockade, the US official said that it will be lifted in proportion to the level of commercial shipping restored through the Strait of Hormuz.

Another important point in the framework deal would be sanctions, and the US is ready to issue some sanctions waiver so that Iran can sell oil freely. The report states that the deal will include Iran's commitment to not pursue a nuclear weapon. During the 60-day ceasefire period, the two sides will negotiate how Iran's highly enriched uranium will be disposed of and the course of action around Iranian enrichment.

# సంపాదకీయం

## శ్రమదోపిడీని ప్రోత్సహిస్తున్న పాలకులు..?

శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది ఏదీ లేదని మహాకవి శ్రీశ్రీ అన్నారు. కార్మిక లోకాన్ని తట్టి లేపిన విప్లవకారుడు శ్రీశ్రీ. అయితే దేశంలో ఐటి విప్లవం వచ్చిన తరవాత పాలకులు కార్మికులను పట్టించుకోవడం మానేశారు. నేటికీ వారి బతుకులు ఛిద్రం అవుతున్నా కనీసం పలకరింపులు, సానుభూతి వచనాలు లేవు. ఇప్పుడు కార్మికులంటే కేవలం కర్మాగారాల్లో పనిచేస్తున్నవారే కాదు. రోడ్డుమీద పడి పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ కార్మికులే. వారికి ముఖ్యంగా ఆరోగ్య, ఆర్థిక భద్రత లేదు. ఆకాశ హర్మ్యాలను కడుతున్నా.. కుటుంబానికి దూరంగా ఊడిగం చేస్తున్నా కూలీ తప్ప పెద్దగా ప్రయోజనాలు కలగడం లేదు. వీరందరికీ ప్రధానంగా ఆరోగ్య వసతి, పెన్షన్ పథకాలు కలగాలి. పనిచేసే ప్రతి ఒక్కరినీ కార్మికులుగా చూడాలి. వారికి విద్య,ఆరోగ్య, పెన్షన్ భద్రత వంటి కనీస సౌకర్యాలు కలగాలి. అలాగే అసంఘటిత కార్మికులను ఆదుకునే ప్రయత్నాలు చేయాలి. పాలకులంతా ఎసి కార్లలో, విమానాల్లో తిరుగుతూ.. ఎసి బంగలాల్లో నివస్తున్నారు. వీరికి సామాన్యుల కష్టాలు తెలియడం లేదు. ప్రజలు కట్టిన పన్నులతో జల్సాలు చేస్తున్నారు. సమాజ గతిని, పురోగతిని శాసించేది, నిర్దేశించేది శ్రామిక వర్గమే. ఆ శ్రమే వెట్టిచాకిరికి గురవుతోంది. శ్రామికుడు దోపిడీకి గురవుఉతన్నాడు. పరిస్థితులు ఇలాగే ఉంటే.. కష్టించి పని చేసే చేతులు పిడికిళ్లు బిగిస్తాయని గుర్తించాలి. ఉద్యమాలు పుట్టుకొస్తాయి. కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మే డే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు. ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూ చోటుచేసుకున్నాయి. షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగా జరుపుకోవాలన్న ఒప్పందం కూడా కుదిరింది. భారతదేశంలో చాలా ఆలస్యంగా కార్మిక దినోత్సవాన్ని జరుపుకున్నాము. 1923 మే 1వ తేదీన మద్రాసులో లేబర్ కిసాన్ పార్టీ ఆధ్వర్యంలో తొలిసారి ఈ వేడుకలను జరుపుకున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరవాత ఐరోపా దేశాల్లో మే 1వ తేదీని సెలవు దినంగా పాటించడం మొదలు పెట్టారు. అనంతరం అనేక దేశాలు ఇదే బాటలో నడిచాయి. చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించిన అనేక సంక్షేమ పథకాలు ఆ రోజునే అమల్లోకి వచ్చాయి. కార్మిక దినోత్సవం సందర్భంగా చాలా దేశాల్లో కార్మికులకు సంబంధించి అనేక సంక్షేమ పథకాలు పుట్టుకొచ్చాయి. అలాగే సంక్షేమ పథకాల అమలుకు, నిరసన ప్రదర్శనలకు మే 1వ తేదీ వేదికగా మారింది. ముఖ్యంగా మేడే రోజున కార్మికులు వారి హక్కులను గుర్తు చేసుకోవడం, సమాజానికి వారు చేసిన సేవలకు గాను తగిన గుర్తింపు ఇచ్చి వారిని సన్మానించడం చేస్తున్నాం. 1916లో తొలిసారిగా రోజుకు 8 పని గంటలు మాత్రమే అన్న డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకారం తెలిపింది. మనదేశంలో ఇతర దేశాల కంటే ముందే కలకత్తాలో కార్మికుల పనిగంటల కోసం హౌరా రైల్వే స్టేషన్లో 1862లోనే సమ్మె చేశారు. 1923లో తొలిసారిగా భారత్ దేశంలో మే డే ను పాటించారు. ఆ తర్వాత 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పడడంతో అప్పటి నుంచి కార్మికవర్గాల్లో చైతన్యం మొదలైంది. దీంతో మే డే పాటిస్తున్నారు. కానీ అసంఘటిత కార్మిక వర్గం అన్ని రంగాల్లో వచ్చింది. 1985 తర్వాత చోటుచేసుకున్న ప్రైవేటైజేషన్, లిబరలైజేషన్, గ్లోబలైజేషన్ పరిణామాల వల్ల అసంఘటిత కార్మికవర్గాల కార్మిక చట్టాలు అమలుకు నోచుకోవడంలేదు. మనదేశంలో అసంఘటిత రంగం పూర్తిగా నిరాదరణకు గురవుతోంది. నిర్మాణ, వ్యవసాయ, గిర కార్మిక రంగాలు పూర్తిగా వెలివేయ వడ్డాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి పాలకులు ముందుకు రావాలి. ముఖ్యంగా, ఐ.టి.రంగంలో ఎంతోమంది ఆడపిల్లలు, యువకులు పనిచేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్ శక్తులు ఎక్కడ శ్రమను దోచుకునే అవకాశం వుంటే అక్కడ కంపెనీలు పెడుతున్నారు. అమెరికాలో వున్న కంపెనీలు అక్కడ ప్రజాచైతన్యం ఉన్నది కాబట్టి కార్మిక చట్టాలు అమలుకానటువంటి ఇండియాలో కంపెనీలు పెడుతూ వాళ్ళచే 10,12 గంటలు పనిచేయి స్తున్నారు. ఐటి రంగంలో పనిచేస్తున్న విద్యావంతులైన యువత శ్రమ దోపిడీకి బలవుతున్నది. రాత్రుళ్లు ఆడపిల్లలను భద్రతలేకుండా ఇళ్ళకు పంపించడం మూలంగా నేరాల సంఖ్య కూడా పెరుగుతున్నది. పెట్టుబడిదారీ వ్యవస్థ వున్నంతవరకు శ్రమదోపిడీ, ఎక్కువ పనిచేయించుకోవడం సర్వసాధారణం. కార్మిక చట్టాలను ఐ.టి. రంగంలో కూడా అమలుకై పోరాటం ఇప్పుడు అత్యంత అవసరం. కార్మిక చట్టాలు అమలు చేయబోమని పాలకవర్గాలు బహుళజాతి కంపెనీలకు హామీలిస్తూ దేశంలోకి స్వాగతిస్తున్నాయి. అసంఘటితరంగంలో అయితే సరేసరి. ఇటీవల ప్రభుత్వం కాంట్రాక్టు, పార్ట్‌టైం ఉద్యోగుల పేరుతో ప్రవేశపెట్టిన ఔట్ సోర్సింగ్‌లోను కార్మిక చట్టాల నియమాలు అమలు కావడం లేదు. అందుకే అనేక సంస్థల్లో రెగ్యులర్ ఉద్యోగుల కన్నా కాంట్రాక్టు ఉద్యోగులే అధికమైనారు. అంతేకాకుండా ప్రభుత్వరంగంలో పనిచేసే ఉద్యోగుల సంఖ్య కూడా క్రమంగా తగ్గిపోయింది. నిరుద్యోగాన్ని, బలహీనతలను ఆసరా చేసుకొని వాళ్ళచే 10,12 గంటలు పనిచేయిస్తున్నారు. ఇది విద్యా, వైద్య రంగాల్లో ప్రయివేటీకరణ పెరిగిన కొద్దీ సర్వీసు భద్రత తక్కువవుతుంది కాబట్టి శ్రమదోపిడీ కూడా పెరుగుతుంది. వెనుకటికి స్కూళ్ళు 10 నుండి 14గంటల వరకు పనిచేసేవి. పిల్లవాణ్ణి ఆరు గంటల కంటే ఎక్కువ చదివించకూడదని విద్యావేత్తలు, పరిశోధకులు చెబుతున్నా, సెమి రెసిడెన్షియల్, రెసిడెన్షియల్ పేర పాఠశాలలు సర్వసాధారణమైపోయాయి. అందుకే ప్రైవేట్ టీచర్స్ నోరు మెదపకుండా 12 గంటలు పనిచేయాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రపంచీకరణ వలన వంద సంవత్సరాల క్రితం సాధించిన కనీస డిమాండ్లు కూడా ఈనాడు అమలుకు నోచుకోవడంలేదు. ఎనిమిది గంటల పనికోసం చేసిన పోరాటం పెట్టుబడిదారీ వర్గం పతనానికి ఆరంభమవుతుందనుకున్నాం. కానీ మళ్ళీ మార్కెట్ శక్తులు పాత పరిస్థితులకు ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాయి. ఆనాటి కార్మికవర్గ చైతన్యం మరోసారి వెల్లివిరుస్తుందని, ఈ మే డే నాడు కొత్త స్ఫూర్తిని రగిలిస్తుందని ఆశిద్దాం. ప్రపంచీకరణ, సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారులు, బహుళజాతి కంపెనీలు, మొదలైనవి శ్రామిక దోపిడీకి, కార్మిక చట్టాల ఉల్లంఘనకు సంఘటితమవుతున్న ఈ తరుణంలోనే ప్రపంచ కార్మికవర్గం ఆ శక్తులను ప్రతిఘటించేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పోరాడాలి. ప్రపంచ శాంతిని అసలు ఈ భూగోళాన్నే కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉంది. అందుకు కార్మిక శ్రేణులు ఏకం కావాల్సిన చారిత్రక సందర్భం కూడా ఇదే.

# కొరకరానికి కొయ్యగా వెనెజులా..!

మెక్సికో వంటి అనేక దేశాల్లో మాదకద్రవ్యాల ముఠాలు ఎలా చెలరేగుతున్నాయో అందరికీ తెలుసు, 'మెక్సికోలో నిజమైన పాలకులు అవే' అని స్వయంగా ట్రంప్ తాజాగా చెప్పాడు. పక్కనే సరిహద్దు నుంచి పెంటానిల్ అనే డ్రగ్ సరఫరా అవుతున్నదని కూడా గతంలో చెప్పాడు.మరి దానిమీద ఎందుకు దాడి చేయలేదన్న ప్రశ్నకు సమాధానం ఉండదు. అసలు కారణమేమిటంటే గత పాతికేండ్లుగా వెనెజులా కొరకరాని కొయ్యగా తయారైంది.క్యూబా చమురు అవసరాలు తీరుస్తున్నది, పెద్ద మొత్తంలో చైనాకు సరఫరా చేస్తున్నది, ఒక్క వీటికే కాదు, ఎవరు వస్తే వారికి విక్రయిస్తున్నది. మనదేశం 2024లో 140 కోట్ల డాలర్ల మేర చమురు దిగుమతి చేసుకుంది. ట్రంప్ బెదిరించటంతో 2025లో 81 శాతం తగ్గించింది.

తెగించినవాడికి తెడ్డె లింగం అన్నట్లుగా ట్రంప్ ఎలాంటి శషభిషలు లేకుండా తన నిజస్వరూపాన్ని బయటపెట్టాడు. కట్టుకథలు చెప్పినా నమ్మేస్థితిలో ప్రపంచం లేదు, శాసించేదిగా అమెరికా లేదు. ఇప్పటికీ బలమైన శక్తిగా ఉన్నప్పటికీ అదుపు చేసే శక్తి దానికి లేదు. ఇంకా ఆలస్యం చేస్తే ఉన్న పట్టు కూడా జారిపోయేట్లు ఉన్నదని భావించి అమెరికా తెగింపునకు దిగింది. భద్రతా మండలిలో ఒక శాశ్వత రాజ్యంగా ఉండి మరో సర్వసత్తాక దేశ అధ్యక్షుడిని కిడ్నాప్ చేసిందంటే ఐరాస ఉండీ లేనట్లే. తాను భాగస్వామిగా ఉండి నెలకొల్పిన అనేక సంస్థలు అనివార్యమై తనకే అడ్డు పడుతుండటంతో క్రమంగా అమెరికా నాశనం చేస్తున్నది. వెనెజులాను ఆక్రమించటం దాని బలహీనతకు చిహ్నం. రష్యాను శాసించలేదని ఉక్రెయిన్ సంక్షోభం వెల్లడించింది. చైనా మిలిటరీ రీత్యా కూడా బలపడుతున్నది.ఈ రెండూ కలిసి వాషింగ్టన్‌ను సవాలు చేస్తున్నాయి.

### మౌనం దాల్చిన 'విశ్వగురు'

అమెరికా ఎత్తుగడల గురించి రకరకాల అభిప్రాయాలు వెలువడుతున్నాయి. మదురోను పట్టుకోవటం కాదని, అసలు లక్ష్యం చైనా అన్నది వాటిలో ఒకటి. చైనాను దెబ్బతీసేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, చిప్స్ అందకుండా ఇప్పటికే ఒక వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. ప్రపంచంలో చమురు దిగుమతి చేసుకొనే దేశాల్లో చైనా అగ్రస్థానంలో ఉంది. వెనెజులా ఒక ప్రధాన సరఫరాదారు, అక్కడ చైనా పెట్టుబడులు కూడా ఉన్నాయి. అక్కడి చమురును స్వాధీనం చేసుకుంటే చైనాకు సరఫరా నిలిపివేయవచ్చు.మరో ప్రధాన సరఫరాదారు ఇరాన్ మీద కూడా మిలిటరీ చర్య ద్వారా దాన్ని ఆక్రమించుకొనేందుకు అమెరికా చూస్తున్నది. ఇదే సమయంలో మరో ప్రధాన వనరుగా ఉన్న రష్యాను కూడా చైనా నుంచి దూరం చేయాలనే ఎత్తుగడ ఉంది. దానిలో భాగంగానే ఉక్రెయిన్‌లో కోరిన ప్రాంతాలను అప్పగించేందుకు కూడా సిద్ధపడుతున్నట్లు ట్రంప్ తీరుతెన్నులు ఉన్నాయి.అయితే అది జరగాలంటే అనేక చిక్కుముడులు ఉన్నాయి. అమెరికా చెలగాటం తమకు ప్రాణగండంగా ఐరోపా భావిస్తే ప్రపంచ రాజకీయాలే మరోమలుపు తిరుగుతాయి. మొత్తమ్మీద చెప్పాలంటే చైనాకు చమురు దొరకకుండా చేయాలనే ఎత్తుగడలో అమెరికా ఉంది. ప్రపంచ ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి వంటిది భారత్ అని చెబుతున్న మన 'విశ్వగురు' నరేంద్రమోడీ మధురో అరెస్టును ఖండించకుండా మౌనముద్ర దాల్చారు. తాను భారత్ పట్ల సంతోషంగా లేనని ఇటీవల ట్రంప్ ప్రకటించాడు. అతగాడిని "సంతుష్టీకరిం చేందుకే" మౌన దౌత్యమా! మొత్తానికి ప్రధానిని అమెరికా ఇరకాటంలో పెట్టింది. చమురుకోసమే అన్నది అందరికీ అర్థమైన అంశం.ఇప్పటికే ఆపరేషన్ సింధూర్‌ను తానే ఆపివేయించానని పదేపదే చెప్పిన ట్రంప్ వాణిజ్య ఒప్పందం గురించి ఇంకా పట్టుబడుతూనే ఉన్నాడు. ఒక వైపు పాకిస్తాన్ మరో వైపు నుంచి బంగ్లాదేశ్‌ను మన మీదకు ఉసిగొల్పుతున్నాడు.

### అమెరికా దురాగతాలు

అమెరికా ఒక దేశాధ్యక్షుడిని పదవినుంచి కూల్చివేయటం నికోలస్ మదురోతోనే ప్రారంభం కాలేదు. పనామాలో స్వయంగా మిలిటరీ



నియంత మాన్యుయల్ నోరిగాను గద్దెనెక్కించింది అమెరికా. సంబంధాలు చెడిన తర్వాత మాదకద్రవ్యాల నిరోధం పేరుతో అదే ఆ మూడు వందల విమానాలు, 27వేల మంది సైనికులతో పనామా మీద దాడి చేసి అతగాడిని పట్టుకుని అమెరికాలో విచారించి నలభైయేండ్ల జైలు శిక్ష వేసింది. మానవాళికి ముప్పు తెచ్చే ఆయుధాలను గుట్టలుగా నిల్వచేశాడంటూ ఇరాక్ మీద దాడిచేసి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను పట్టుకొని తర్వాత ఉరితీసి చంపింది.హైతీ అధ్యక్షుడు జీన్ బెర్ట్రాండ్ అరిస్టైడ్‌ను కిడ్నాప్ చేసి పదవి నుంచి తొలగించింది. హొండూరాస్ అధ్యక్షుడు జువాన్ ఆర్లాండో హెర్నాండెస్‌ను అరెస్టు చేసి అమెరికా కోర్టులో మాదక ద్రవ్యాల కేసులో 45ఏండ్ల శిక్షవేసింది. ట్రంప్ అతగాడిని క్షమించి జైలునుంచి ఇటీవలనే విడుదల చేశాడు. ఇరాన్‌లో అమెరికా, ఇతర ఐరోపా దేశాల చమురు కంపెనీలను జాతీ యం చేసినందుకు ప్రధాని మహమ్మద్ మొసాదిక్‌ను తొలగించి నియంతషాను గద్దెనెక్కించింది. గౌతమాలాలో కమ్యూనిజాన్ని వ్యతిరేకించే పేరుతో జాకబ్ ఆర్బెంజ్‌ను తొలగించింది. అతనికీ కమ్యూనిజానికి సంబంధం లేదు. పశ్చిమదేశాలను వ్యతిరేకించే వామపక్ష అనుకూలుడైన అధ్యక్షుడు అబ్దుల్ కరీం ఖాశింను ఇరాక్‌లో హత్య చేయించింది. దక్షిణ వియత్నాంలో తామే గద్దె నెక్కించిన నియంత నగో దిన్ డైమ్ కమ్యూనిస్టులను అణచటంలో విఫలమయ్యాడని మిలిటరీ తిరుగుబాటులో తొలగించింది. కమ్యూనిస్టుల మీద నెపాన్ని నెట్టింది.గ్రెనడాలో హడ్సన్ ఆస్టిన్‌ను తొలగించింది. లిబియాలో గడాఫీని కూలదోయించి హత్య చేయించింది. ఈ దురాగతాలన్నీ అమెరికా అధిపత్యం కోసమేనన్నది చరిత్ర చెబుతున్న సత్యం. వీటిని నిలువరించాలంటే ప్రజా ఉద్యమాలే శరణ్యం.

### ఆధిపత్యం కోసమే అమెరికా దురాగతాలు!

లాటిన్ అమెరికాలోని వెనెజులా రాజధాని కారకాస్‌పై జనవరి మూడవ తేదీన దాడిచేసిన అమెరికా, నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీసుకుపోయిన విషయం తెలిసిందే. నార్కో టెర్రరిస్టుగా అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపెట్టగా తాను ఎలాంటి నేరం చేయలేదని కోర్టులో మదురో చెప్పాడు. తదుపరి పరిణామాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా తామే వెనెజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటిం చాడు. ఏ న్యాయశాస్త్రంలోనూ ఒక దేశాన్ని నడిపించటం గురించి మనకు కనపడదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను బెదిరించాడు. ఆర్థిక, రాజకీయ "సంస్కరణలు" చేపట్టాలని, అందుకు వెనెజులా పూర్తిగా సహకరిస్తుందంటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ట్రంప్ ఆదేశించాడు. ఒక పెద్ద బృందం అక్కడికి వెళ్లనుందని సలహాదారు స్టీఫెన్ మిలర్ చెప్పాడు. అమెరికా చర్యను ఐరాస ఖండించినా ఈ దురాగ తాలకు కళ్లెం వేసే పరిస్థితి లేదు. ఇదిలా ఉండగా, మదురో అరెస్టుపై ప్రపంచదేశాల్లో నిరసనలు జ్వాలలు చెలరేగాయి. అమెరికాలోనూ ప్రదర్శనలు సాగాయి. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవహక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతి సూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించిన ఉదంతాలు కోకొల్లలు. అది సమర్థించని నియంతలు లేరు, మారణకాండ లేదు. తమదారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తర్వాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో, ప్రపంచానికి ఎలాంటి ముప్పురానుందో ! రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ హిట్లర్, యూదుల మారణకాండకు పాల్పడినా, అనేక దేశాలను ఆక్రమించుకోవటం ప్రారంభించినా "ప్రజాస్వామిక ముసుగు" వేసుకున్న దేశాలేవీ అడ్డుకోలేదు, వాడికి అమెరికా ఆయుధాలు కూడా అందించింది. సోవియట్ కమ్యూనిస్టుల మీదకు వెళ్లినపుడు సోషలిస్టు వ్యవస్థను అంతం చేస్తాడని కమ్యూనిస్టు వ్యతిరేకులందరూ ఆనందించారు. ఉక్కుమనిషి స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించి చుక్కలు చూపించిన తర్వాత హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరు?

### అంతర్యుద్ధాలకు ఆజ్యం

తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. అది అక్కడితోనే ఆగదు. రెండవ ప్రపంచ యుద్ధంతో భౌతిక వలసలు సాధ్యం కాదని గ్రహించిన సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ పేరుతో మార్కెట్‌లను స్వాధీనం చేసుకొనేందుకు చూశారు. అది కూడా సాధ్యం కాదని ఎనభైయేండ్ల అనుభవం తేల్చింది. అందుకు గాను అంతకు ముందునాటి ఆక్రమణలు మినహా మరో మార్గం లేదని, గతంలో తమ పెరటితోటగా పరిగణించిన లాటిన్ అమెరికాతోనే ప్రారంభం అని వెనెజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్ లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్య వాదంగా చరిత్రలో నమోదైంది. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిరపరిస్థితి రోజురోజుకూ పెరుగుతు న్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనా లోని గాజా, పశ్చిమగట్టు, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనెజు లాలపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్నదిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తమ్మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించు కొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది. వెనెజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా "ప్రజాస్వామ్యం, చట్టబద్దమైన పాలన నెలకొల్పే చర్య"గా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. అమెరికా చెప్పిన కట్టుకథలనే వల్లిస్తున్నాయి.ఒక పథకం ప్రకారం వెనెజులాలో తన తొత్తు మరియా కొరీనా మచాడోకు నోబెల్ బహుమతి ఇప్పించిన అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుకపలుకులు పలికిస్తున్నది. వాటిని పట్టుకుని పశ్చిమదేశాల మీడియా వేదవాక్కులుగా చెబుతున్నది. వెనెజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు చివరికి అమెరికా సంస్థలు కూడా చెప్పలేదు.డ్రగ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డిఇఎ) తాజా నివేదికలో ఒక పేరాలో మాత్రమే పేర్కొన్నది. ఐరాస వందపేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఐరోపా సమాఖ్య నివేదికలో కూడా అంతే. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ రోతపాటలను పాడుతున్నాయి.

# అంతా రామపక్షమే...!



దేశం ప్రమాదంలో ఉంది. ప్రజాస్వామ్య వాదులంతా ఆందోళనలో ఉన్నారు. నేరమే అధికారమైనది. ప్రశ్న దేశద్రోహమైంది. శాంతి దోషమయింది, హితువు విషమైంది. ఏకచక్ర సంతలో బేర సారాలు తప్ప మానవ సంబంధాల్లేవు. దేశం, ద్వేషం, గతం పేరుతో విషం చిమ్ముతున్నారు. సకల భావజాలరంగాలపై బుల్డోజర్లు దూసుకొస్తున్నాయి. బహుళ అస్తిత్వాలకు భిన్న ఆహారపు అలవాట్లకు, ఆహార్యాలకు, భిన్న భాషా సంస్కృతులకు, విశ్వాసాలకు చోటులేకుండా పోతున్నది. వైవిధ్యంతో ప్రజలు జీవించటాన్ని సహించని ఒక వాతావరణం తీవ్రమైంది. సాంస్కృతిక ఆధిపత్యం రోజురోజుకూ పెరుగుతుది. ఈ సమయంలో తొలిసారిగా కేరళలోని కొచ్చిలో రాజేంద్ర మైదానంలో ఇండియన్ కల్చరల్ కాంగ్రెస్ (ఐసిసి) కేరళ ప్రభుత్వం, ఇతర సాంస్కృతిక సంస్థల సహకారంతో నిర్వహించింది. దేశ సాంస్కృతిక రంగ చరిత్రలో ఇంత పెద్దఎత్తున జాతీయ సాంస్కృతిక సమావేశాలు జరిగిందిలేదు. దీనికి కారణం, ముంచుకొస్తున్న ప్రమాద సూచికలే ఈ సమావేశం ఏర్పాటుకు దారితీసింది. ఏకత్వం అనే పెద్ద విపత్తు దేశం మెడ మీద కత్తిలా వేలాడుతున్నది. ఏకరాజ్య స్థిరీకరణ దిశగా అధికారం సాగుతున్నది. అడ్డెదురు లేకుండా అడ్డుగోడల్ని కడుతున్నారు. ఇక్కడ ప్రతిపక్షం లేదు, అంతా రామపక్షమే. ఇలాంటి కీలకమైన వాతావరణంలో ఈ మహాసభలు జరిగాయి. పెరుగుతున్న మతతత్వం అసహన వాతావరణాన్ని ఎదుర్కోవాలి. చెరిపేస్తున్న చరిత్ర గుండెలపై దూసుకొస్తున్న బుల్డోజర్లను నిలువరించాలి, ఇండియా ఏక్తా కాదు!బహుళ స్వరాల గుండెచప్పుడు, కులం, మతం, ప్రాంతం, భాష, జెండర్, వర్గం వంటి భేదాలు లేకుండా పౌరులందరూ సమానులేనని చాటిచెప్పాలి. గోడల్ని ఛేదించే బహుళ స్వరాలు, ప్రతిఘటన కళలు, ఒక ప్రత్యామ్నాయ వేదికలో కలయిక, మూడు రోజులు ఎనిమిది వేదికలపై జరిగాయి. సుమారు మూడువందల మంది వాలంటీర్లు వేలాదిమంది సాంస్కృతిక ప్రదర్శకులు, అనేక సంస్థలు, కళాకారులు, సాహితీ ప్రముఖులు, విశాలత్వంగల సృజనకారులు ఒకచోట కలిసి సంభాషించుకోవడం, ఒక్కొక్క రాష్ట్రాల అనుభవాలు కలబోసు కోవడం, సమిష్టిగా ఒక నిర్ణయానికి వచ్చి కర్తవ్యాలను రూపొందించుకోవడంలో కార్యోన్ముఖుల్ని చేసింది. దేశవ్యాప్తంగా ప్రత్యామ్నాయ సాంస్కృతికోద్యమా లకు సానుకూల పాఠాలు నేర్పింది. ప్రత్యామ్నాయ కార్యక్రమాలతో నిరంతరం ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చింది. కేరళ ప్రత్యామ్నాయ సాంస్కృతిక ప్రత్యేకతను చాటింది. ప్రగతిశీల ఉద్యమాలకు పుట్టినిల్లు సమావేశ స్థలం కేరళ కావడం వలన ఆటంక శక్తులకు అడ్రస్ లేని చోటు, కనుకనే భద్రత నిచ్చింది. ఒకే సమయంలో పలు రకాల వేదికలలో 'చర్చాగోష్టు'లు, సాహిత్య సంభాషణలు, సంగీతం శాస్త్రీయం, నాటకాలు, వీధి నాటకాలు, సాంప్రదాయ నృత్యాలు, జానపద కళలు, లింగ మార్పిడి కళాకారులు, మరుగుజ్జుల కళా ప్రదర్శనలు, అంధులు, వికలాంగులు, ముస్లిం మైనారిటీల సాంస్కృతిక కళారూపాలు, పాలిస్తీనా కళాకారులు, గాజా సంఘటనపై ఫొటో ఎగ్జిబిషన్ ఎటుచూసినా ఒక సాంస్కృతిక తిరణాలను తలపింపజేసింది. గోడల్ని ఛేదించే ప్రత్యామ్నాయ కలాలు, గళాలు ఒకటై బహుళ స్వరాలు ఒక సమూహ సమానత్వ గానాన్ని వినిపించాయి. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఎర్నాకులంలోని రాజేంద్ర మైదానంలో మొదటి రోజు ఇండియన్ కల్చరల్ కాంగ్రెస్‌ను ప్రారంభించి, ప్రసంగించారు. మతోన్మాదం, ఫాసిజం, కుల వివక్ష,ఆర్థిక అణచివేతల నుంచి ప్రజలను సాంస్కృతికం గా విముక్తి చేయడమే. ఈనాటి మహాసభల కర్తవ్యమని అన్నారు. కవులు, కళాకారులు, వ్యక్తులు, శక్తులు సంస్థలను కలుపుకుని సమిష్టి ఉమ్మడి వేదికల ద్వారా సహ జీవన సంస్కృతిని, సౌభ్రాతృత్వ భావనను పెంపొందించడానికి ప్రజాస్వామ్య వాదులందరూ కలిసి పని చేయాలి. నూతన సంస్కృతిని పాదుకొలుపుతూ ప్రకృతిని నిరంతరం కాపాడుకో వాలి. ఇలాంటి కల్చరల్ సమావేశాల ద్వారా సమాజాన్ని మానవీయంగా మార్చుకునే సంసిద్ధతను పెంచాలి. కేరళ న్యాయశాఖ మంత్రి రాజీవ్ పాల్గొన్నారు. ప్రముఖ హిందీ కవి అదూర్ గోపాలకృష్ణ, ప్రముఖ కవి అశోక్ వాజపేయి, తెలుగు ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, ప్రముఖ కవి సచ్చిదానంద, జావేద్ అఖ్తర్, సిద్ధార్థ వరదరా జన్ కనుమొళి, సినీనటి రోహిణి, టి.ఎం కృష్ణ, శాంతా ధనుంజరు, రత్న పాఠక్, జివన్ దేవి పాల్గొన్నారు. ఒక సెమినార్ సెషన్స్‌లో 'ది వైర్'ఎడిటర్ సీమచిస్తి మాట్లాడారు. " కేరళలో నేను ఊపిరి పీల్చుకుంటున్నాను. ఢిల్లీలో ఉక్కపోత విషపూరిత గాలివీస్తుంది. ఢిల్లీలో అధికారంలో ఉన్నవారు రాజకీయాలు, సంస్కృతిని మీడియాను విషపూరితం చేస్తున్నారు. చారిత్రాత్మకంగా, సాంప్రదాయమైన గోడలుండగా వాటిని బలోపేతం చేసేపని, కొత్త గోడలు నిర్మించే పని ముమ్మరంగా చేస్తున్నారు. పాత గోడలను, కొత్త గోడలను కూల్చాల్సిన బాధ్యత కళాకారులపై ఉంది" ఉందని చెప్పారు. ''కేరళ, తమిళనాడు రాష్ట్రంలో స్వేచ్ఛ వాయువుల్ని పీల్చగలుగుతున్నాము. దేశం నిషేధం విధించిన మంచి సినిమాలు, మంచి నాటకాలు ప్రదర్శించగలుగుతున్నాం. ఇలాంటి కల్చరల్ మహాసభలు దేశవ్యాప్తంగా చాలా అవసరమని" మద్రాసు సంగీత కారుడు టి.ఎం.కృష్ణ అభిప్రాయపడ్డారు. ఇండియన్ కల్చరల్ కాంగ్రెస్ ముగింపు సభలో భారతీయ సినీ నటుడు మమ్ముట్టి పాల్గొన్నారు. 'మనిషిని జైలులో పెట్టడం, రాజ్యాలకు సులువు కానీ ఆలోచనలను, సత్యాన్ని బంధించడం ఎవరికైనా అసాధ్యమని ,ద్వేషానికి ప్రేమతోనే జవాబులివ్వాలి' అని పేర్కొన్నారు. "కేరళలో నాటకరంగం చాలా గొప్ప పాత్రను పోషించింది. 'నువ్వు నన్ను కమ్యూనిస్టుని చేశావు' అనే ఒక నాటకం 1950లో రంగస్థలం సాధించిన ఒక గొప్ప విజయం. 1957లో కమ్యూనిస్టులను కేరళలో అధికారంలోకి తెచ్చేంతగా నాటకాలు ఉపయోగపడ్డాయి. ప్రజల్ని ఎంతగానో ఆలోచింపజేశాయి. అందుకు కళలు నాటకాలు ఒక తుఫాన్‌లా ప్రజల్ని కదిలించాయని" గుర్తుచేశారు. ఈ మహాసభల్లో ప్రముఖుల ప్రసంగాలన్నీ కూడా కొత్త ఆలోచనలకు బీజం వేశాయి. కళారంగాల్లో, పనిచేసేవారు హేతుదృష్టితో, సత్యశోధనకు, స్వతంత్ర పరిశోధనలకు పూనుకోవాలి. స్వేచ్ఛగా, నిక్కచ్చిగా రాయ టానికి, తినటానికి, బతకటానికి అవకాశం రోజురోజుకూ తగ్గిపోతున్న ఈ పరిస్థితులపై తలపడాలి. మూఢత్వానికి నిరంకుశ పోకడలకు వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని నిర్మించాలి. సాంస్కృతిక పోరాటాలకు సిద్ధం చేయాలి. నాటకమెప్పుడు ఆగిపోదు, నడుస్తూనే ఉంటుంది. విశ్వాసాల కన్నా విజ్ఞానం విశాలమైనది. నిరంతరం తార్కిక అన్వేషణతోనే జ్ఞానాన్ని పెంచుకోవాలి. గత చరిత్రను విశ్లేషించుకోవాలి. భవిష్యత్తును మానవీయంగా ప్రజా స్వామికంగా నిర్మించుకోవాలి. అప్పుడే మన నాగరికత వికసిస్తుంది. ఇవన్నీ సాంస్కృతిక విశాల ఐక్యవేదికల ద్వారా మాత్రమే అధిగమించగలం. పౌర సమాజంలో సహజీవన సంస్కృతిని సౌభ్రాతృత్వ భావనలను పెంపొందించే ప్రజాస్వామ్య వాదులు అందరితో కలిసి పనిచేయాలి. ఒక నూతన సంస్కృతిని పాదుకొల్పాలి. ప్రకృతిని నిరంతరం కాపాడుకోవాలి. సమాజంలో "తీసివేతలకు సాంస్కృతిక కూడికలే జవాబులు". ఈ మహాసభలు సకల కళల్ని, సాహిత్యాన్ని, సాంస్కృతిక రంగాల్లోని ప్రముఖులను ఒకచోట చేర్చాయి. భారతదేశపు బహుళ సాంస్కృతిక వారసత్వాన్ని చాటిచెప్పాయి.

# SpaceX, OpenAI IPO Buzz May Boost Indian US Investments, Nasdaq Returns And AI Craze Drive Interest




**New Delhi:** Upcoming public listings of major global technology companies such as SpaceX, OpenAI and Anthropic are expected to increase investments by Indian retail investors in US equities. According to a report by Moneycontrol, fintech and broking firms offering global investing services are already seeing strong investor interest in these companies.

***Platforms Report Sharp Growth***

Investment platform smallcase said it expects fivefold growth in global investing activity because of the strong pipeline of US IPOs. The company recently launched US investing through GIFT City. Founder Vasanth Kamath said investors are showing strong interest in sectors like artificial intelligence and space technology. Meanwhile, INDmoney said searches related to SpaceX have increased ten times on its platform. HDFC Securities also reported rising interest in global investing. CEO Dhiraj Relli said the company grew 80 percent over the last year and expects the momentum to continue.

***Upcoming IPOs Creating Excitement***

Reports suggest that SpaceX may launch its IPO as early as June 12. The company is expected to target around $75 billion in fundraising at a valuation of nearly $1.75 trillion. If it happens, it could become one of the biggest stock market listings ever. OpenAI and Anthropic are also expected to launch their IPOs later this year, although official dates have not yet been announced. Indian investors cannot directly participate in these IPOs before listing. However, those with US brokerage accounts can buy and sell these stocks once trading starts in the American market.

***AI And Space Themes Attract Investors***

Experts say Indian investors are becoming more interested in US markets because they offer exposure to sectors not easily available in India. Artificial intelligence, space technology, electric vehicles, cloud computing and semiconductor companies are among the biggest attractions. The report also said the Nasdaq index has delivered nearly 40 percent returns over the past year despite global economic challenges.

***GIFT City Route Gains Attention***

The GIFT City route has also made global investing easier for Indians. It offers lower transaction costs and easier access to international markets. However, investments above Rs 10 lakh attract 20 percent tax collected at source, which can later be adjusted against tax liability.

# Ashok Leyland Reports 17% Revenue Growth, Net Profit Up 11% In Q4 FY26




**Mumbai:** Ashok Leyland reported higher consolidated revenue and profit for the quarter ended March 31, 2026, supported by growth in its commercial vehicle and financial services businesses. Revenue from operations rose 17 percent year-on-year to Rs 17,246 crore in Q4 FY26, compared with Rs 14,696 crore in the year-ago quarter. Profit after tax increased 11 percent to Rs 1,381 crore from Rs 1,246 crore. Profit before tax stood at Rs 1,940 crore during the quarter. The company's board also approved a second interim dividend of Rs 2.50 per equity share.

***Sequential And Annual Growth***

On a sequential basis, revenue increased 16 percent from Rs 14,830 crore reported in Q3 FY26, while net profit climbed 60 percent from Rs 862.2 crore. Total expenses during the quarter rose to Rs 15,493 crore from Rs 13,097 crore a year earlier, mainly due to higher material, employee and finance costs. Finance costs increased to Rs 1,241 crore from Rs 1,053 crore in Q4 FY25. The quarter also included exceptional loss items of Rs 19.3 crore, compared with Rs 325.2 crore in the previous quarter. Tax expense for the quarter stood at Rs 558.5 crore.

***What Drove The Numbers?***

The commercial vehicle business remained the largest contributor to revenue, generating Rs 15,087 crore during the quarter, while the financial services segment contributed Rs 2,159 crore. The company said revenue growth was supported by higher vehicle sales and improved financing operations. Earnings per share for the quarter came in at Rs 2.20 compared with Rs 1.92 in Q4 FY25. Ashok Leyland also continued to maintain healthy operating margins, with operating margin at 12.2 percent during the quarter.

***Full-Year Performance***

For FY26, consolidated revenue from operations rose 16 percent to Rs 56,362 crore from Rs 48,535 crore in FY25. Annual net profit increased 10 percent to Rs 3,721 crore compared with Rs 3,383 crore in the previous year. Profit attributable to owners of the company stood at Rs 3,471 crore for FY26. The company declared a total dividend of Rs 3.50 per share for the year, including the previously announced interim dividend. Ashok Leyland said the statutory auditors issued an unmodified opinion on the financial statements.

# Investor Vijay Kedia Urges Govt To Remove LTCG Tax, Says 12.5% Levy Hurts Long-Term Investors



**New Delhi:** Veteran investor Vijay Kedia has urged Finance Minister Nirmala Sitharaman to abolish long-term capital gains (LTCG) tax on listed equities. Kedia shared his views in a post on X, saying long-term investors should not be treated like speculators. He said investors who stay invested in companies for many years help businesses grow, create jobs and support the economy.

***Kedia Says Long-Term Investors Build Wealth***

According to Kedia, long-term shareholders provide "patient capital" that companies need for expansion and innovation. He argued that the government already earns taxes at several stages through corporate tax, GST, employee income tax, customs duty and stamp duty. Charging LTCG tax again on investors amounts to taxing the same value creation twice, he said. Kedia also said India should encourage people to move savings from gold into equities. He believes stock market investments help build businesses and create employment, while gold remains mostly a passive asset.

***Debate Around LTCG Tax Continues***

LTCG tax on listed equities was reintroduced in 2018 after a gap of 14 years. Gains above Rs 1 lakh were taxed at 10 percent. In Budget 2024, the government increased the LTCG tax rate to 12.5 percent and raised the exemption limit to Rs 1.25 lakh. Recently, Finance Minister Nirmala Sitharaman also said the government is open to hearing concerns from investors regarding LTCG and short-term capital gains tax rules. However, the government has earlier clarified in Parliament that there is no proposal under consideration to abolish LTCG tax completely.

***Investors Divided On The Proposal***

Kedia's comments have triggered discussion among investors and market experts. Some investors believe removing LTCG tax could attract more long-term investments and improve market sentiment. Others feel the government may find it difficult to give up a major source of tax revenue. Government data showed that LTCG tax collections from listed equities stood at nearly Rs 98,681 crore in FY23.

# Reliance Chairman Mukesh Ambani Skips Salary For 6th Year, Company Reports Record Rs.95,754 Crore FY26 Profit



**Mumbai:** Reliance Industries Chairman and Managing Director Mukesh Ambani has not taken any salary from the company for the sixth straight year. According to the company's latest annual report, Ambani did not receive salary, allowances, retirement benefits, commission, stock options or any other perks from FY 2020-21 to FY 2025-26. Reliance said Ambani had decided to give up his salary in June 2020 during the Covid-19 pandemic. The decision was taken voluntarily while the country was facing social and economic challenges.

***Decision Continues Despite Record Profit***

What makes the move more notable is that Reliance Industries reported its highest-ever annual profit in FY26The company posted a consolidated net profit of Rs 95,754 crore during the financial year. At the end of FY26, Reliance Industries had a market capitalisation of Rs 18,19,103 crore, or around $191.8 billion. Despite the strong financial performance and growth in business, Ambani continued with his decision not to accept any salary from the company.

***Salary Was Earlier Fixed At Rs 15 Crore***

Even before the pandemic, Mukesh Ambani had maintained a conservative approach towards his compensation. From FY 2008-09 onwards, he had capped his annual salary at Rs 15 crore. This salary level remained unchanged for around 12 years despite the company's rising profits and expanding business operations.

Executive compensation often becomes a topic of discussion in the corporate world, especially when companies report high profits and top executives receive large pay packages. In such an environment, Ambani's decision to continue without salary for six years is being viewed as a rare example in corporate India. Reliance Industries said its remuneration policy is performance-based and aligned with industry standards. The policy is reviewed regularly by the company's Human Resources, Nomination and Remuneration Committee.

# India's Crude Oil Imports Jump 11% To 5 Million BPD In May, Russian Purchases Rise 23% Amid West Asia Disruptions



**New Delhi:** India's crude oil imports rose 11 percent in May to 5 million barrels per day (bpd), according to a Moneycontrol report citing data from commodity analytics firm Kpler. The increase was mainly supported by stronger imports from Russia and Venezuela. The country imported around 4.5 million bpd in April. May imports are now expected to become the highest-ever crude import volume for the month of May. Kpler analyst Sumit Ritolia told Moneycontrol that India's average crude imports in 2025 stood near 4.8 million bpd, while May volumes are tracking close to 5 million bpd. India increased its purchases of Russian crude by 23 percent in May to 1.9 million bpd, compared to 1.57 million bpd in April. Russia continued to remain India's largest oil supplier during the month.

The United Arab Emirates was the second-largest supplier with 540,000 bpd, while Saudi Arabia supplied 398,000 bpd. However, imports from the UAE declined 4 percent from April levels. Saudi Arabian supplies fell sharply by 41 percent due to continuing disruptions linked to the Strait of Hormuz situation. India also increased crude purchases from Venezuela, the United States, Brazil, Oman and Angola as refiners looked to diversify supply sources amid tensions in West Asia. Venezuela became the fourth-largest supplier with 303,000 bpd. Imports from Brazil rose 5.3 percent to 290,000 bpd, while US crude imports jumped 107 percent to 209,000 bpd. Analysts said Venezuelan crude remains attractive for Indian refiners because it is cheaper and suitable for complex refineries. The crude is also less exposed to disruptions in the Middle East. According to Kpler, lower crude demand from China released additional oil supplies into Asian markets. This helped refiners in India, South Korea and Southeast Asia secure more cargoes and avoid a bigger refining supply squeeze.

# Alkem Labs Q4 Profit Drops 27.7% To Rs.236 Crore, Company Declares Final Dividend Of Rs.10 Per Share




**Mumbai:** Mumbai-based pharmaceutical company Alkem Laboratories reported a decline in its consolidated net profit for the fourth quarter of FY26. The company posted a net profit of Rs 236 crore for the quarter ended March 2026. In the same quarter last year, the company had reported a profit of Rs 306 crore. This marks a decline of 27.7 percent on a year-on-year basis. According to the company, the profit was impacted by a one-time loss of Rs 135 crore recorded during the quarter.

***Revenue Shows Strong Growth***

Despite lower profit, Alkem Labs reported strong growth in its revenue.

The company's consolidated revenue from operations rose 14.6 percent to Rs 3,603 crore in Q4 FY26 from Rs 3,144 crore in the same quarter of the previous financial year.

The growth in revenue indicates steady demand for the company's pharmaceutical products in both domestic and international markets.

***EBITDA And Margins Improve***

Alkem Labs also reported a sharp rise in EBITDA during the quarter. The company's EBITDA increased 32.2 percent to Rs 517 crore compared to Rs 391 crore reported a year ago. EBITDA margin improved to 14.4 percent from 12.4 percent in Q4 FY25, showing better operational performance and improved efficiency. The improved margins came despite pressure on overall profitability because of the exceptional one-time loss.

***Final Dividend Announced***

The company announced a final dividend of Rs 10 per equity share for FY26. The total dividend payout is expected to be around Rs 119.57 crore. Alkem Labs said August 7 has been fixed as the record date to determine eligible shareholders. The dividend will be paid from September 1 onwards, subject to approval from shareholders at the company's annual general meeting. Earlier in February 2026, the company had declared an interim dividend of Rs 43 per share.

***New Executive Director Appointment***

The company also announced the appointment of Madhurima Singh as Executive Director for a period of five years starting December 20. The appointment is part of the company's leadership strengthening efforts.

# UK Likely To Resist Sunil Mittal's Bid To Raise BT Stake, Sovereign Control Concerns Come Into Focus



**Mumbai:** The UK government is expected to oppose any move by Bharti Enterprises Chairman Sunil Bharti Mittal to increase his stake in British telecom company BT, according to a report by the Financial Times. The report said British authorities are worried about maintaining sovereign control over critical national infrastructure. Telecom networks are considered highly sensitive because they support communication, defence and digital services across the country. At present, Bharti Enterprises owns a 24.95 percent stake in BT.

***Reports Of Stake Hike Trigger Debate***

The development comes after reports suggested that Bharti Enterprises was exploring the possibility of raising its holding in BT to just below the level that would require a mandatory takeover offer. However, Bharti had earlier clarified that it is comfortable with its current shareholding and has no immediate plans to increase the stake further. A spokesperson for Mittal declined to comment on the latest report, while BT also chose not to comment. Bharti Enterprises strengthened its role in BT last year when Sunil Bharti Mittal and Bharti Airtel Vice-Chairman and Managing Director Gopal Vittal joined the BT board as non-independent non-executive directors. Their appointment was seen as a major step in Bharti's long-term relationship with the UK telecom giant. Mittal has repeatedly spoken about building strong global telecom partnerships and expanding Bharti's international presence. Earlier this month, Mittal said he plans to gradually hand over leadership responsibilities to the next generation over the coming decade.

## మావిగన్‌తో జగన్ కు బంపర్ మైలేజ్



విజయవాడ,: వైసీపీ ట్రెడిషనల్ పొలిటిక్స్ కి దూరంగా ఉండే పార్టీ. ఒక భిన్నమైన వైఖరితో సాగే పార్టీ. ప్రచారం విషయంలో చూస్తే ఆ పార్టీ తీరే వేరుగా ఉంటుంది. అవతల ప్రత్యర్థి టీడీపీ అయితే పబ్లిసిటీ విషయంలో చాలా స్పీడ్ గా ఉంటుంది. పైగా వ్యూహాలు ఎత్తుగడలలో టీడీపీని మించిన వారు ఉండరు. అలాంటి పార్టీతో వైసీపీ ఎపుడూ పోటీపడలేని స్థితిలోనే ఉంటుంది. అలాంటివి వైసీపీ మావి గన్ అన్న ఒకే ఒక్క స్టెప్ తో ఏకంగా వంద కోట్ల రూపాయిల విలువ చేసే పబ్లిసిటీని ఫ్రీగా కొట్టేసిందా అన్న చర్చ అయితే సాగుతోంది. మావిగన్ అన్నది వైసీపీ కాకతాళీయంగా అన్నదా లేక మనసులో ఉంచుకుని సరైన సమయంలో వదిలిన పంచ్ నా లేక టీడీపీ కూటమి అమరావతి రాజధాని అన్న బలమైన స్లోగన్ ని ఎంతో కొంత అడ్డుకునేందుకు వేసిన పాచికా అన్నది తెలియదు కానీ మావిగన్ మాత్రం జగన్ నోటి వెంట రాగానే సోషల్ మీడియా మొత్తం షేక్ అయింది. అంతే కాదు ఏపీ రాజకీయమంతా మొదట షాక్ అయింది ఆ మీదట హీటెక్కిపోయింది. ఇక మావిగన్ అన్నది ట్రెండింగ్ లో ఉంటూ ట్రోలింగ్ కా బాప్ అనిపించుకుంది. ఇది నెగిటివ్ ప్రచారమా లేక పాజిటివ్ ప్రచారమా అన్నది పక్కన పెడితే వైసీపీని ఎక్కడో తీసికెళ్ళి పెట్టింది అన్నది మాత్రం వాస్తవం అని అంతా అంటున్నారు. వైసీపీ అధినేత 2017 లో నిర్వహించిన భారీ పాదయాత్ర సమయంలో వైసీపీకి వచ్చిన హైప్ పొలిటికల్ గా హైలెట్ అయిన తీరు అందరికీ తెలిసిందే. ఆ తరువాత అంతటి పొలిటికల్ వైబ్రేషన్స్ అయితే వైసీపీకి ఎక్కడా రాలేదు. అధికారంలో ఉన్నపుడు కానీ గడచిన రెండేళ్ళ విపక్ష పాత్రలో కానీ వైసీపీ డిఫెన్స్ మోడ్ లో ఉంటోంది. చాలా సార్లు సైలెంట్ మోడ్ నే నమ్ముకుంది. ఇక అనేక సార్లు కార్నర్ అవుతూ వస్తోంది. కానీ ఇన్నేళ్ళ తరువాత మళ్లీ నాటి హైప్ వైసీపీకి క్రియేట్ అయింది అంటే దానికి వన్ అండ్ ఓన్లీ రీజన్ మావిగన్ అని అంటున్నారు. మావిగన్ అన్న మూడు అక్షరాల పదం వైసీపీని పొలిటికల్ గా ఏపీ రాజకీయ తెర మీద ఫుల్ ఫోకస్డ్ గా నిలిచేలా చేసింది అని అంటున్నారు. ఇక దీని మీద జరిగిన చర్చ ఇంతా అంతా కాదు అది పాజిటివ్ గా జరిగిందా లేక నెగిటివ్ గా జరిగిందా అన్నది పక్కన పెడితే వైసీపీ అన్న పేరు ప్రతీ చోటా నానేలా చేసింది. ఆ విధంగా చూస్తే ఏప్రిల్ నెల మొదటి తేదీన వైసీపీ అధినేత జగన్ వైసీపీ కేంద్ర కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టారు. ఆ రోజున ఆయన మావిగాన్ అని ప్రతిపాదించారు. అంతే నాటి నుంచి దాదాపుగా నెల రోజులుగా అదే సోషల్ మీడియాలో తెగ ట్రెండింగ్ అవుతోంది. ఎంతలా అంటే మరే టాపిక్ కూడా కనీసంగా చర్చకు నోచుకోనంతగా ఈ ఒక్క టాపిక్ తోనే వైసీపీ బహుళ ప్రచారం పొందింది. నిజం చెప్పాలంటే ఈ సమయంలో అంటే వైసీపీ భారీ ఓటమిని అందుకుని విపక్షంలో ఉంటూ కేవలం 11 సీట్లతో చతికిలపడిన వేళ ఆ పార్టీ రాజకీయంగా ఇబ్బందులు పడుతున్న వేళ వచ్చిన ఈ బూస్టింగ్ కానీ జరిగిన ప్రచారం కానీ రూపాయలలో లెక్క కడితే కచ్చితంగా వంద కోట్ల పై మాటే అంటున్నారు. అంటే పార్టీ ఖజానా నుంచి వంద కోట్లు తీసి పబ్లిసిటీ చేయించుకుంటే వచ్చే పబ్లిసిటీ ఫ్రీగానే వచ్చేసింది అన్న మాట. ఈ ప్రచారం అంతా మీడియానే మోసింది. భారీగా చేసింది. అది మెయిన్ స్ట్రీమ్ మీడియానా లేక సోషల్ మీడియానా లేక డిజిటల్ ఫ్లాట్ ఫారం నా అన్నది పక్కన పెడితే ఒక్క మావిగన్ తో వైసీపీ అచ్చంగా ఉచిత ప్రచారాన్ని వందల కోట్ల దాకా పొందేసింది. ఇందులో జనాలదే తొంబై శాతం పాత్ర అయితే వైసీపీ నుంచి మావిగాన్ ని సమర్ధించుకుంటూ చేసిన ప్రచారం కేవలం పది శాతం మాత్రమే. అంటే ఇంతలా ఇది ప్రచారం అవుతుందని బహుశా వైసీపీ కూడా ఊహించి ఉండదు ఏది ఏమైనా వైసీపీకి ఈ సమయంలో అయితే ఇది బాగా జనంలో ఫోకస్ అయ్యేలా చేసింది మరి ఇది పాజిటివ్ గానా నెగిటివ్ గానా అన్నది పక్కన పెడితే ఒక రాజకీయ పార్టీకి కావాల్సినంత ప్రచారం అయితే దక్కింది. ఆ విధంగా వైసీపీ లక్కీ అనే అంటున్నారు.

## కొంప ముంచుతున్న కృత్రిమ కొరత




కాకినాడ,: ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ కొరత ప్రజలను ఇబ్బంది పెడుతోంది. విపక్షవైసీపీఆయకులునిపై నిరసనలు తెలుపుతున్నారు. కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఏపీలో ఈ పరిస్థితి నెలకొందని మాజీ సీఎం జగన్ విమర్శించారు. పొరుగున ఉన్న కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎలాంటి కొరత లేదని కూటమి అధికారంలో ఉన్న ఏపీలో మాత్రం ప్రజలకు పెట్రోల్,డీజిల్ దొరకడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. అయితే సమస్యకు ప్రధాన కారణాలు పానిక్ కొనుగోళ్లు, సరఫరా ఆలస్యాలు, పరిశ్రమల డిమాండ్ మార్పులు అని అధికారులు చెబుతున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 4,500కి పైగా పెట్రోల్ బంకుల్లో 10?70 శాతం మూతపడ్డాయి. కర్నూలు, నంద్యాల్, గోదావరి, విశాఖలో నో స్టాక్ బోర్డులు కనిపించాయి. రోజువారీ 6,330 కిలో లీటర్ల పెట్రోల్, 9 వేల కిలో లీటర్ల డీజిల్ అమ్మకాలకు 50 శాతం అధిక డిమాండ్ ఏర్పడటంతో సంక్షోభం తీవ్రమైంది. దొరకదనే కారణంతో చాలా మంది అవసరానికి మించి కొనుగోలు చేస్తున్నారు.పానిక్ భయంతో అనవసర కొనుగోళ్లు పెరగడం కొరతకు ప్రధాన కారణం. సాధారణ అమ్మకాలకు రెట్టింపు డిమాండ్ వచ్చింది. పారిశ్రామికులు అధిక ధరల కారణంగా రిటైల్ డీజిల్‌కు మారారు,వ్యవసాయ రంగంలో కూడా డిమాండ్ పెరిగింది. యుద్ధాలు, ఆయిల్ కంపెనీల రెండు రోజుల ఆలస్య సరఫరా, క్రెడిట్‌కు బదులు క్యాష్ డిమాండ్ కృత్రిమ కొరతను మరింత పెంచాయి. సీఎం చంద్రబాబు పరిస్థితిపై సమీక్షలు నిర్వహించారు. అధిక సరఫరా కోరారు. మంత్రి నాదెండ్ల మనోహర్ కొరత లేదని, పోయోకపోతే డీలర్లపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రైవేటు సంస్థల సరఫరా ఆగిపోవడంపై కూడా చర్చించారు.పానిక్ కొనుగోళ్లు తగ్గిస్తే సమస్య త్వరగా సద్దుమణుగుతుంది. ఆయిల్ కంపెనీలు సరఫరాను మెరుగుపరచాలి, పరిశ్రమలకు ప్రత్యేక సరఫరా ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం డీలర్లను పరిగణనలోకి తీసుకుని, పారదర్శకత పెంచాలి.

**పొలిటికల్ మైలేజ్ కోసం వైసీపీ:** ప్రజా సమస్యల పట్ల పోరాడాల్సిన అవసరం ప్రతిపక్ష పార్టీకి ఉంటుంది. ఎందుకంటే ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎండగట్టాల్సిన బాధ్యత కూడా ప్రతిపక్ష పార్టీ మీద ఉంటుంది. కానీ ఏపీలో ఇందుకు విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. 2024 ఎన్నికల్లో అక్కడ కూటమి జోరు ముందు వైసిపి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేకపోయింది. ప్రతిపక్ష హోదా కోసం అడుక్కోవలసిన పరిస్థితి ఆ పార్టీకి ఏర్పడింది.. ఏపీలో కూటమి ప్రభుత్వానికి సమాంతరంగా మరో పార్టీ లేదు కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ అక్కడ తుడిచి పెట్టుకుని పోయింది కాబట్టి.. వైసిపి నే అనధికారికంగా ప్రతిపక్ష హోదాలో ఉంది. ఆ పార్టీ అధ్యక్షుడిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆ మధ్య రైతుల సమస్యల మీద ధర్నాలు చేశారు. రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక అనధికారిక ప్రతిపక్ష నాయకుడిగా అది ఆయనకులభించిన గౌరవం. ఆయన ఆ పని చేయాలి కూడా.. కాకపోతే ప్రజా సమస్యలపై పోరాడుతున్నామని చెప్పి ప్రభుత్వంపై అడ్డగోలుగా విమర్శలు చేస్తే జనం అసలు సహించ రు.ప్రస్తుతం మధ్య ఆసియా ప్రాంతంలో యుద్ధం కొనసాగుతోం ది. ఇప్పటికీ ఇరాన్ హార్మోజ్ జలసంధి విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ జల సంధి మీదుగా సరుకు రవాణా కావడం లేదు.

## యాక్షన్ మోడ్ లోకి కేటీఆర్...



హైదరాబాద్,: రంగంలోకి కేటీఆర్.. ఫస్ట్ స్టెప్‌లోనే సంచలన నిర్ణయం! బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్‌కు.. 'సంపూర్ణ బాధ్యతలు' అప్పగిస్తున్నట్టు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన 24 గంటల్లోనే కేటీఆర్ రంగంలోకి దిగిపోయారు. రాష్ట్ర స్థాయి కమిటీని అలానే ఉంచి.. జిల్లా, మండల స్థాయి కమిటీలను వెంటనే రద్దు చేశారు. ఇదేసమయంలో తన విచక్షణ మేరకు కీలక నేతలను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో తొలి అడుగుగా.. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)పై కేటీఆర్ దృష్టి పెట్టారు. దీనిలో జరిగే అవకతవకలను గుర్తించే బాధ్యతను మాజీ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్‌కు అప్పగించారు.హైదరాబాద్, సికింద్రాబాద్‌లో చేపట్టిన సర్ ప్రక్రియలో అధికార పార్టీ కాంగ్రెస్, బీజేపీలు చేతులు కలిపే ప్రమాదం ఉందని.. బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించే అవకాశం ఉందని కేటీఆర్ అంచనా వేశారు. ఈ క్రమంలో నకిలీ ఓట్లు, దొంగ ఓట్లను గుర్తించడం తోపాటు.. బీఆర్ ఎస్ అనుకూల ఓటర్ల పేర్లను జాబితాల నుంచి తొలగించకుండా చూడాలని తలసానికి కేటీఆర్ సూచించారు. దీనికి సంబంధించి పార్టీ తరఫున కార్యకర్తలను నియమించుకుని పర్యవేక్షించే అవకాశం ఆయనకు కల్పించారు. ఏ ఒక్క బీఆర్ ఎస్ సానుకూల ఓటు కూడా పోవడానికి వీల్లేదని స్పష్టం చేశారు.గత ఏడాది జరిగిన.. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం ఉప ఎన్నికలో బీఆర్ ఎస్ అనుకూల ఓట్లను తొలగించారని.. అందుకే తాము నష్టపోయామని చెప్పారు. ఈ నేపథ్యంలో గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని సర్ ప్రక్రియను అత్యంత నిశితంగా పరిశీలించాల ని సూచించారు.

అదేవిధంగా రాబోయే ఎన్నికలపైనా కేటీఆర్ ముందస్తుగానే సమీక్షలు నిర్వహించారు. ఏయే నియోజకవర్గాల్లో ఏమేరకు సానుకూలత ఉందన్న విషయాన్ని ఆరా తీశారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకువె ళ్లాలని ఆయన సూచించారు. ప్రజల మధ్య ఉండే నాయకులే గుర్తింపు ఉంటుందని తేల్చేశారు.

తన సోదరి కవిత రాజకీయాలు.. ఆమె పెట్టుకున్న టీఆర్ ఎస్ పార్టీపైనా కేటీఆర్ నర్మగర్భంగా మాట్లాడారు. కొత్త పార్టీ అని పిలుస్తూ.. "కొత్త పార్టీలపై ఎవరూ స్పందించొద్దు. సమయం, సందర్భం చూసుకుని కేసీఆర్ సర్ స్పందిస్తారు. అప్పటి వరకు ఓపికగా ఉండండి. ఎన్ని పార్టీలు వచ్చినా.. కేసీఆర్ నాయకత్వాన్నే ప్రజలు కోరుకుంటున్నారు. ఈ విషయంలో రెచ్చగొట్టే వ్యాఖ్యల విషయంలో మీరు అప్రమత్తంగా ఉండండి" అని నాయకులకు తేల్చి చెప్పారు. త్వరలోనే జిల్లాలు, మండలాల వారీగా కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు.

## గ్లోబల్ క్యాపిటల్ గా విశాఖ..

### ఏపీకి 11,056 కోట్లు.. ఇదీ బాబు మార్క్ పరిపాలన.. సంపద..



విజయవాడ,: ఒక ఎకో సిస్టం డెవలప్ కావాలంటే అక్కడ అనుకూల పరిస్థితులు సృష్టించాలి. అవి సృష్టించాలంటే అక్కడి నాయకత్వానికి దూర దృష్టి ఉండాలి. అలాంటి దూర దృష్టి ఉన్న నాయకుడు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలడు. దానికోసం అవకాశాలను సృష్టించగలడు. అంతిమంగా ఆ ప్రాంతాలను గొప్పగా వృద్ధి చేయించగలడు. అలాంటి నాయకుడే ఇప్పుడు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన దార్శనికత వల్ల ఏపీ కథ మొత్తం మారిపోయింది.ఏ ప్రభుత్వానికైనా ఆదాయం అత్యంత అవసరం. ఎందుకంటే ఆదాయం ఉంటేనే అభివృద్ధి పనులు చేయడానికి సాధ్యమవుతుంది. సంక్షేమ పథకాలు అమలు చేయడానికి వీలవుతుంది. ఆదాయం రావాలంటే ప్రజల్లో నమ్మకం పెరగాలి. కొనుగోలు శక్తి పెరగాలి. అప్పుడే ఆర్థిక వృద్ధి.. అభివృద్ధి సాధ్యమవుతుంది.. ఏపీ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోంది.. ముఖ్యంగా 2019 నుంచి 2024 వరకు ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉండేది. అప్పులు మాత్రం దారుణంగా ఉండేది. ఈ క్రమంలో నాశనమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నాలు మొదలుపెట్టారు. తన అనుభవాన్ని మొత్తం రంగరించారు. ఫలితంగా ఏపీ రాష్ట్ర అభివృద్ధి బాట పట్టింది.ఏపీ రాష్ట్రానికి సంబంధించి రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయాన్ని పరిశీలనకు తీసుకుంటే.. గత ఆర్థిక సంవత్సరం అద్భుతమైన వృద్ధి కనిపించింది. అంతకుముందు ఏడాదితో పోల్చి చూస్తే ఇది ఏకంగా 25% ఎక్కువ. బడ్జెట్ అంచనాలను దాదాపు 98.4% సాధించింది. 2024-2025లో 8, 847 కోట్లుగా ఉన్న ఆదాయం.. 2025-26 లో 11,056 కోట్లకు చేరుకుంది. డిజిటల్ విధానం, పరిపాలన సంస్కరణల వల్ల రిజిస్ట్రేషన్ల ఆదాయంలో పెరుగుదల కనిపించింది.. ఈ స్థాయిలో ఆదాయం సాధించడం అంటే మామూలు విషయం కాదు.. పైగా ఇంతటి వృద్ధి అన్ని రకాల వసతులు ఉన్న రాష్ట్రాల్లో కూడా సాధ్యం కాలేదు.

కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టడం.. రాజధాని నగరంలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతూ ఉండడం.. ప్రభుత్వపరంగా సానుకూల నిర్ణయాలు కనిపిస్తూ ఉండడంతో.. ఏపీ రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం అమాంతం దూసుకుపోయింది.. ఇదే జోరు గనుక కొనసాగితే వచ్చే రోజుల్లో కూడా ఆదాయం మరింత పెరుగుతుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు"ఆంధ్రప్రదేశ్లో సానుకూల వాతావరణం కనిపిస్తోంది. ఒకప్పటి మాదిరిగా ఒత్తిడి లేదు. అన్ని అనుమతులు త్వరగానే వస్తున్నాయి. భూమి కేటాయింపులు కూడా జరిగిపోతున్నాయి..

ప్రభుత్వం రంగంలోకి దిగి అన్ని రకాల అనుమతులు త్వరగానే లభించేలా చేస్తుంది. ముఖ్యంగా డిజిటల్ విధానంలో భూ వ్యవహారాలు సాగుతు న్నాయి. దీనివల్ల ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోతున్నాయి. ఇవి మార్పునకు సంకేతంగా కనిపిస్తున్నాయని" భూములు కొనుగోలు చేస్తున్న వారు అంటున్నారు.

**గ్లోబల్ క్యాపిటల్ గా విశాఖ**

విశాఖపట్నం ప్రాంతాన్ని పర్యాటకంగానే ఇప్పటిదాకా చూశారు. అయితే ఆ నగరంలో మరో కోణాన్ని చూశారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు. అందువల్లే ఈ ప్రాంతంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఆయన శ్రీకారం చుట్టారు. 2014 నుంచి 2019 వరకు విశాఖపట్నం లో విస్తృతంగా రోడ్లను నిర్మించారు. ఐటీ కార్యకలాపాలకు విశాఖపట్నం అనుకూలంగా ఉంటుందని కార్పొరేట్ కంపెనీలకు సంకేతాలు పంపించారు. దీంతో మనదేశంలో పేరుపొందిన కంపెనీలు శాఖలను ఏర్పాటు చేశాయి. 2019లో ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాత ఐటీ కార్యకలాపాలు మందగించాయి.మళ్లీ ఇప్పుడు ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖపట్నం రూపు రేఖలు మారిపోతున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా ఐటీ కార్యకలాపాలు మొదలయ్యాయి. ఇప్పటికాలానికి అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారంగా పనిచేసే డేటా సెంటర్లు కూడా విశాఖపట్నంలో ఏర్పాటు కాబోతున్నాయి. దీనికి తోడు క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో కూడా విశాఖపట్నం అగ్రగామిగా వెలుగొందడానికి అడుగులు వేస్తోంది. విశాఖపట్నంలో మౌలిక వసతులు పెరిగిపోవడం.. భూములు ఇవ్వడానికి రైతులు ముందుకు రావడంతో అక్కడ పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతోంది..చంద్రబాబు విశాఖపట్నం గ్లోబల్ క్యాపిటల్ గా మార్చడానికి అడుగులు వేస్తున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో హైదరాబాద్ నగరంలో ఐటి అభివృద్ధికి చంద్రబాబు తీవ్రంగా కృషి చేశారు. ఇప్పుడు ఏపీలో ముఖ్యంగా విశాఖపట్నంలో ఐటీ ఆధారిత కార్యకలాపాలు సాగడానికి చంద్రబాబు అడుగులు వేస్తున్నారు. విశాఖపట్నం కి గ్లోబల్ గుర్తింపు తీసుకురావడానికి ఆ మధ్య జరిగిన ప్రపంచం పెట్టుబడిదారుల సదస్సులను ఉపయోగించుకున్నారు. ఈ క్రమంలోనే విశాఖపట్నంలో గూగుల్ వంటి సంస్థలు తమ కార్యకలాపాలను వేగవంతం చేయడానికి అనుకూల పరిస్థితులు కల్పించారు. కేంద్రంలో ఎలాగూ సపోర్ట్ ఉంది కాబట్టి.. చంద్రబాబు గూగుల్ ప్రతినిధులతో మంతనాలు జరపడం ఈజీ అయిపోయింది.ఐటీ మంత్రిగా నారా లోకేష్ తెరమందు ప్రయత్నాలు మొత్తం చేశారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను సరళీకృతం చేశారు. ప్రపంచ పెట్టుబడిదారులకు గుమ్మంగా విశాఖపట్నం ఎందుకు ఉంటుందో పదేపదే వివరించే ప్రయత్నం చేశారు. దీనికి తోడు భూముల కేటాయింపు నుంచి మొదలుపెడితే అనుమతుల వరకు ప్రతి విషయంలోనూ ఆయన చొరవ తీసుకున్నారు. అందువల్లే గూగుల్ వంటి ప్రతిష్టాత్మక సంస్థ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చింది. గూగుల్ సంస్థ రావడంతో.. రిలయన్స్.. అదాని.. మిట్టల్ వంటి సంస్థలు కూడా వచ్చేశాయి. ఇవన్నీ కూడా ఒక విశాఖపట్నం నగరంలోనే దాదాపు మూడు లక్షల కోట్లకు మించి పెట్టుబడులు పెడుతున్నాయి. దీనిని బట్టి విశాఖపట్నం నగరానికి భవిష్యత్తు కాలంలో ఏస్థాయిలో డిమాండ్ ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.. ఒక బిజినెస్ ఏర్పాటు కావాలంటే దానికి అనుకూల పరిస్థితులు ఉండాలి. ఆ పరిస్థితులను చంద్రబాబు కల్పించారు కాబట్టి.. విశాఖపట్నం గ్లోబల్ కాపిటల్ గా మారబోతోంది.

## సొంత నియోజకవర్గాలపై దృష్టి

విజయవాడ: ఎన్నికలకు రెండున్నర సంవత్సరాలకు పైగా సమయం ఉంది. పైగా వారంతా సిట్టింగ్ ఎమ్మెల్యేలే. అయినప్పటికీ వచ్చే ఎన్నికలపై ఇప్పటి నుంచే కొందరు ఎమ్మెల్యేలు దృష్టి పెట్టారు. గత ఎన్నికల్లో తమ సొంత ప్రాంతాలను కాదని వేరే ప్రాంతాలకు వెళ్లి వేరే నియోజకవర్గాలకు వెళ్లి పోటీ చేశారు. దీంతో ఇప్పుడు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో.. వచ్చే ఎన్నికల్లో కూడా పోటీ చేస్తే తమ పరిస్థితి ఏమిటి అన్నది కొంతమంది ఎమ్మెల్యేలకు దిగులు పట్టుకుంది. ఇది వాస్తవం కూడా. గత ఎన్నికల్లో అంటే కూటమి ప్రభావం ఉంది. వైసీపీపై ప్రజల్లో వ్యతిరేకత కూడా ఉంది. కాబట్టి ఎవరు పోటీ చేశారు.. ఎవరు నిలబడ్డారు.. అన్నది కూడా కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్లు గమనించలేదు. కేవలం పార్టీ గుర్తులు, పార్టీ అధినేతలను చూసి వారు ఓటేశారు. కానీ వచ్చే ఎన్నికల నాటికి ఈ పరిస్థితి రిపీట్ అవుతుందా అంటే కష్టం. ఎందుకంటే ఐదు సంవత్సరాల పరిపాలన కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో ప్రభావం చూపిస్తుంది. ఎంతో కొంత వ్యతిరేకత ఏ ప్రభుత్వం పైన అయినా ఉంటుంది. దీనికి చంద్రబాబు మాత్రం అతీతులు కారు. గత 2019 ఎన్నికల్లో ఓడిపోయిన విషయం గుర్తుండే ఉంటుంది కదా. ఈ నేపథ్యంలో ఇప్పుడు చాలామంది ఎమ్మెల్యేలు తమ తమ సొంత నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఒకవైపు పనులు చేస్తూనే.. ఎందుకైనా మంచిది అని తమ సొంత నియోజకవర్గాలపై ఒక అడుగు వేశారు. ఇటువంటి వారిలో మాజీ మంత్రులు ఉన్నారు. సీనియర్ నాయకులు కూడా ఉన్నారు. వీరంతా తరచుగా తమ తమ సొంత నియోజకవర్గంలో పర్యటించడంతోపాటు అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా తమ అనుచరుల ద్వారా తెలుసుకుంటు న్నారు. స్థానిక ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకతను వీరు నిరంతరం తెలు సుకునే ప్రయత్నంలో ఉన్నారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో తమ సొంత నియోజకవర్గంలో పోటీ చేస్తే తమ గ్రాఫ్ ఏ విధంగా ఉంటుందన్న విషయాన్ని ఇప్పటినుంచి లెక్కలు కట్టుకునే పరిస్థితి కనిపిస్తోంది. ఈ జాబితాలో మాజీ మంత్రి ప్రస్తుతం ఎమ్మెల్యే కళా వెంకట్రావుతో పాటు సీనియర్ నాయకులు, జూనియర్ ఎమ్మెల్యేలు ఇలా అనేకమంది ఉన్నారు. వీరందరి లక్ష్యం.. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించటం. అయితే తమది కానీ నియోజకవర్గంలో మళ్లీ పోటీ చేస్తే వ్యతిరేకత మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

ఇది తమకు మైనస్ గా మారుతుందని భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు తమ తమ సొంత నియోజకవర్గాలకు వెళ్లి పోటీ చేసి మరోసారి గెలుపు గుర్రం ఎక్కి దిశగా ఆలోచన చేస్తున్నారు. అప్పుడు ఎంత వ్యతిరేక ప్రభావం ఉన్నప్పటికీ.. సొంత నియోజకవర్గంలో సొంత అనుచరులు సొంత సామాజిక వర్గం తమకు సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని నాయకులు అంచనా వేస్తున్నారు. మరి దీనికి ఎటువంటి పరిస్థితులు వస్తాయి.. పార్టీ అధినేత చంద్రబాబు ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారు అనేది చూడాలి.

## సొంత ఇమేజ్ పై దివ్యదృష్టి...

కాకినాడ,:రాజకీయాల్లో వారసత్వాలకు కొదవలేదు. అది పురుషులైనా మహిళలైనా ఇటీవల కాలంలో రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ పొలిటికల్ కెరీర్ను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి వారిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తుని నియోజకవర్గం ఎమ్మెల్యే కీలకమని చెప్పాలి. గత ఎన్నికల్లో తుని నియోజకవర్గ నుంచి మాజీ మంత్రి సీనియర్ మోస్ట్ నాయకుడు యనమల రామకృష్ణుడి కుమార్తె యనమల దివ్య పోటీ చేశారు.. విజయం కూడా దక్కించుకున్నారు. నిజానికి వైసీపీ ఇక్కడ బలంగా ఉంది. స్థానికంగా కూడా వివాదరహితంగా వైసిపి గత ఎన్నికల సమయంలో వ్యవహరించింది. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ తునిలో వైసీపీ విజయం సాధిస్తుందని చాలామంది అంచనా వేశారు. కానీ దీనికి భిన్నంగా తుని పొలిటికల్ తెరపై తొలిసారి యనమల రామకృష్ణుడి కుమార్తె దివ్య విజయం సాధించారు. పైగా ఆ సమయంలో సొంత కుటుంబంలోనే రెండు వర్గాలుగా ఏర్పడిన పరిస్థితి ఉంది, యనమల రామకృష్ణుడు సోదరుడు యనమల కృష్ణుడు వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారు. టిడిపి ఓటు బ్యాంకు చీల్చే ప్రయత్నం చేశారని పెద్ద ఎత్తున చర్చ కూడా సాగింది. యనమల దివ్య ఘన విజయం దక్కించుకున్నారు. నియోజకవర్గంలో ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ఇప్పుడు రెండు సంవత్సరాలు గడిచిపోయిన తర్వాత మరి ఆమె పరిస్థితి ఏ విధంగా ఉంది.. నియోజకవర్గం అభివృద్ధి.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల తీరు ప్రజలకు అందుతున్న లబ్ధి వంటివి ఏ మేరకు దివ్యకు పేరు తీసుకు వస్తున్నాయి.. అనేది చూస్తే సానుకూల పరిణామాలే కనిపిస్తున్నాయని స్థానిక రాజకీయ నాయకులు చెబుతున్నారు.గత ఎన్నికల వరకు యనమల రామకృష్ణుడి పేరుతోనూ యనమల కుటుంబం పేరుతో రాజకీయాలు చేసిన దివ్య ఇప్పుడు సొంతంగానే తన ఇమేజ్‌ను పెంచుకునే ప్రయత్నంలో ఉన్నారు. దీనికి తోడు వైసిపి తరఫున కార్యక్రమాలు చేసేందుకు పెద్దగా ఆసక్తి కనిపించని పరిస్థితి ఉంది.

ఇది దివ్యకు మరింతగా కలిసి వచ్చింది. వ్యక్తిగతంగా ఉన్నత విద్యావంతురాలు అయిన దివ్య సమస్యలను పరిష్కరించే విషయంలోనూ అధికారులను ముందుకు నడిపించే విషయంలోనూ చాలా విజ్ఞతతో వ్యవహరిస్తున్నారు. ఆమె వేస్తున్న అడుగులు మంచి ఫలితాన్ని అందిస్తున్నాయి. ఎక్కడ ఎమ్మెల్యే పై వ్యతిరేకత కనిపించడం లేదు. సొంత పార్టీలోనూ కలివిడితనం స్పష్టంగా ఉంది. అయితే క్షేత్రస్థాయిలో కార్యకర్తలను కలుపుకుని వెళ్లే విషయంలో ఎమ్మెల్యే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పార్టీ తరఫున కార్యక్రమాలు నిర్వహించాలి. నియోజకవర్గంలో అభివృద్ధి విషయాన్ని పరిశీలిస్తున్నప్పటికీ వ్యక్తిగత అంశాల విషయంలో కార్యకర్తల నుంచి వస్తున్న విజ్ఞాపనలను కూడా ఆమె పరిశీలనలోకి తీసుకుంటే వచ్చే ఎన్నికల్లో వరుసగా విజయం సాధించేందుకు అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# SEBI turns 38: Finance Minister warns of AI and deepfake threat to markets, launches nationwide investor awareness drive



